# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 227 | బుధవారం 08-01-2025 | పేజీలు : 12 | వెల-6






## కాంగ్రెస్ పార్టీ కొత్త కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం

న్యూఢిల్లీలోని కోట్ల మార్గ్‌లో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్' జనవరి 15న ప్రారంభం కానుంది. ఈ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆ రోజు ఉదయం 10 గంటలకు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా పలువురు సీనియర్ నాయకులు హాజరవుతున్నారు.

-మిగతా2లో



## ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం

**రూ.92 కోట్లతో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి**
**మదర్ డైరీ, శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో 8 వేలమందికి ఉద్యోగాలు**
**టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు**
**40 ఏళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల**
**కుప్పం సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

2లో

కుప్పం : 'నన్ను గుండెల్లో పెట్టుకుని ఇంతవాణి? చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకునేందుకే స్వర?కుప్పం విజన్ - 2029 డాక్యుమెంట్ రూపొందించా. పేదరిక నిర్మూలన, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణా కేంద్రాలు, అందరికీ విద్య వంటి 10 అంశాలకు విజన్ డాక్యుమెంటులో ప్రాధాన్యత ఇచ్చాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం రెండోరోజు పర్యటనలో మదర్ డెయిరీ, కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు.

## ధాన్యంలో దోపిడీ



**ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు**
**మార్కెట్‌లో వ్యాపారుల మాయాజాలం**
**లభించని ప్రభుత్వ 'మద్దతు'**
**నామమాత్రంగా పనిచేస్తున్న కొనుగోలు కేంద్రాలు**
**భారీగా నష్టపోతున్న అన్నదాతలు**
**పొదుపు సంఘాల పాత్రను మరిచిన అధికారులు**

ధాన్యం కొనుగోళ్లలో ప్రైవేటు వ్యాపారులు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారు.

2లో

## పుస్తకాల బరువు తగ్గించండి... నాణ్యత పెంచండి!:

**స్కూలు, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేశ్ సమీక్ష**
**ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలపై చర్చ**
**ఉన్నత విద్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా మార్పులు**
**జీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు కసరత్తు**

2లో








## నాంపల్లిలో ఉద్రిక్తత

### గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యత్నం

ఫ్లెక్సీలు చించేసిన కార్యకర్తలు
లాఠీచార్జి చేసిన పోలీసులు.. పలువురి అరెస్ట్
ప్రియాంకపై బీజేపీ నేత అనుచిత వ్యాఖ్యల ఎఫెక్ట్
ఇవాళ ఉదయం బీజేపీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ ఆందోళన
ఇరుపార్టీల కార్యకర్తల పరస్పర దాడులు : ఒకరికి గాయాలు

తెలంగాణ పల్లె వెలుగు

నాంపల్లిలో ఉద్రిక్తత కొనసాగుతోంది. వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ సీనియర్ నేత రమేశ్ బిదూరి చేసిన అనుచిత వ్యాఖ్యలు గొడవకు కారణమయ్యాయి. ఇవాళ ఉదయం కాంగ్రెస్



## ఖబడ్దార్

మేం తల్చుకుంటే మీరు రోడ్లపై తిరుగరు
ఈ దాడి సీఎంకు తెలియకుండా జరగదు
బీజేపీ ఆఫీసుపై దాడిని ఖండించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## అయోధ్య నగర్లో ఇళ్లకు అనుమతులు ఉన్నాయా.

**అనుమతులు లేకుండా రోజు,రోజుకు వెలుస్తున్న ఇళ్ళు.**
**రైతు నగర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటే అధికారులకు ఎందుకంత భయం.**
**అధికారులపై దాడులు,పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులా.**
**అయోధ్యా నగర్ కు వెళ్ళాలంటే భయమా...లోపాయికారీ ఒప్పందాలతో వెళ్ళడం లేదా.**
**మీడియా లో ఎన్ని కథనాలు వచ్చినా భయమే లేదంటున్న అధికారులు.**
**కూటమి ప్రభుత్వంలో అధికారులపై చర్యలు నిల్.**

2లో

నంద్యాల ప్రతినిధి. జనవరి 07. పల్లె వెలుగు



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అక్రమాలు,అన్యాయాలు,లంచాలకు తావులేకుండా సుపరిపాలన అందిస్తారని ప్రజలు భావించారు.వైసిపి ప్రభుత్వ పాలనలో విసిగి పోయిన ప్రజలు ప్రపంచ దేశాలన్నీ ఆంధ్ర రాష్ట్రం పై చూసేవిధంగా కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో గెలిపోయించారు.వైసిపి ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా కేవలం11 సీట్లకే పరిమితం చేసి గట్టి దెబ్బకొట్టారు.అభివ ృద్ధి,ఉద్యోగ అవకాశాలు, రోడ్లు, త్రాగునీరు,సాగునీరు,ఫ్యాక్టరీలు వస్తాయని ప్రజలు ఆనం దించారు.

## టిబెట్ పీఠభూమిలో భారీ భూకంపం.. 95 మంది మృతి

**7.1 తీవ్రతతో భారీ భూకంపం**
**నేలమట్టమైన భవనాలు**
**కొనసాగుతున్న సహాయక చర్యలు**
**భారత్ లోనూ ప్రకంపనలు**




శక్తిమంతమైన భూకంపం నేడు టిబెట్ ను కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రత నమోదైన ఈ భూకంపం కారణంగా 95 మంది మ ృత్యువాత పడ్డారు. 130 మంది గాయపడ్డారు.

# ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం

**కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92 కోట్లు**

2047 నాటికి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం తయారుకావాలి. మరో మూడు నెలల్లో కుప్పానికి వస్తాను. కడా ఆధ్వర్యంలో కుప్పంలో చేపట్టే అభివృద్ధి పనులను నేను స్వయంగా పర్యవేక్షిస్తాను. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92.22 కోట్లు మంజూరు చేశాము. అందులో రూ. 22 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెస్ నిర్మాణం పూర్తి చేస్తాము. గత ఐదేళ్లు ఈ ప్రాంగణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. రూ.20 కోట్ల వ్యయంతో కుప్పంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తాం. రూ.10 కోట్ల వ్యయంతో కుప్పంలో 10 జంక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారులను సుందరీకరిస్తాము. విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.3 కోట్లు మంజూరు చేశాం. రూ.19 కోట్ల వ్యయంతో పార్కులను అభివృద్ధి చేయబోతున్నాము. కుప్పం నియజకవర్గంలో గుంతల రోడ్లు కనపడకూడదు. రహదారుల అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ. 34.27 కోట్లు మంజూరు చేశాం. శాంతిపురం పరిధిలో మదర్ డెయిరీకి 41 ఎకరాల 21 సెంట్లు ఇచ్చాము. రూ. 105 కోట్ల వ్యయంతో రాబోతున్న ఈ డెయిరీ వల్ల 4 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. అలాగే శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో మరో 4 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. కుప్పం పరిధిలో రూ.22 కోట్ల వ్యయంతో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశాం. డ్వాక్రా ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాను. ఇప్పుడు కుప్పం నియోజకవర్గంలో అలీప్ సంస్థ సహకారంతో మహిళలకు పలు ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తారు.



**టాటా సహకారంతో మెరుగైన వైద్య సేవలు**

కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేస్తున్న కడా అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కుప్పాన్ని టూరిజం హబ్ గా మారుస్తా. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందులో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్టును కూచిపూడి నృత్యం థీమ్‌తో ఆధునీకరిస్తున్నాము. కుప్పం ప్రజలు కాలుష్యానికి దూరంగా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాను. ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి. కుప్పంలో కార్గో ఎయిర్ పోర్టు రాబోతోంది. ఇక్కడి ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి తీసుకొస్తున్నాము. టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు

# అయోధ్య నగర్లో ఇళ్లకు అనుమతులు ఉన్నాయా.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పనిచేస్తారని ఆశించారు.తెలుగుదేశం ప్రభుత్వం వస్తె అన్యాయాలు,అక్రమాలు,అధికారుల నిర్లక్షం,లంచాలు ఇస్తే పనులు చేస్తున్న అధికారులు ఇలాంటి వార్తలకు ప్రభుత్వం స్పందిస్తుందని మీడియా ప్రతినిధులు ఆశపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా మీడియా మిత్రులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వార్తలు సేకరిస్తున్నారు.వార్తలకు న్యాయం జరుగుతుందని భావించిన పాత్రికేయుల ఆశ నిరాశే మిగిలింది.రాష్ట్రంలో అన్ని శాఖల అధికారుల ఓట్లతోన్ కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు స్పృహలో అధికారులు ఉన్నారు.మీడియా ప్రతినిధులు ఎన్ని వార్తలు రాసినా,మేము ఎంత లంచాలు తిన్న ఉన్నతాధికారులు,ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోరని ధీమాతో అధికారులు ప్రవర్తిస్తున్నారు.నంద్యాల టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు లంచం లేనిదే పనిచేయడం లేదు.డబ్బులు ఇవ్వకపోతే వజ్రాయుధం షాట్ ఫాల్ ఉపయోగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇటీవల మున్సిపల్ కమిషనర్ పట్టణంలో 160 అక్రమ నిర్మాణాలు గుర్తించామని,ప్రభుత్వ అనుమతులు తీసుకోకుంటే కేసులు నమోదు చేస్తామని మీడియాలో చెప్పారు కానీ నేటి ఆచరణలో కనిపించడం లేదు.పూర్తి వివరాలు అడిగితే అంతా గోప్యమే. వివరాల్లోకి వెళితే నంద్యాల కు కూతవేటు దూరంలో రైతు నగర్ కు వెళ్ళే రహదారిలో ఇటీవల అయోధ్యా నగర్ ఏర్పాటయింది.సెంటు 8 నుంచి 10 లక్షలకు వస్తుండడంతో పలువురు స్థలాలు కొనుగొలుచేసారు. నంద్యాల జిల్లా కావడంతో భూములకు ధరలు పెరగడం,ఇంటి బాడుగలు పెరగడంతో స్థలాలు కొన్నవారు ఇళ్లు కట్టుకోవడానికి సిద్దం అయ్యారు.ఇంటి అనుమతుల కోసం వెళ్లిన ప్రజలకు టౌన్ ప్లానింగ్ అధికారులు చుక్కలు చూపిస్తూ వారు అడిగినంత ఇవ్వకపోవడంతో అనుమతులు తీసుకోకుండా కొందరు ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు.అయోధ్యా నగర్లో అనుమతులు లేకుండా ఇళ్ళు నిర్మిస్తున్నారని ప్రచారమాధ్యమల్లో వార్తలు రావడంతో చుట్టపుచూపుగా వెళ్లి దాదాపు 60,70 ఇల్లు ఉంటే ఓ 10,15 ఇళ్లకు అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రైతు నగర్ కు చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో అయోధ్యా నగర్ ఉన్నట్టు సమాచారం.ఇటీవల ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ ప్రాంతంలో అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని మీడియా ద్వారా తెలుసుకొని అక్కడికి వెళ్ళిన టౌన్ ప్లానింగ్ అధికారులపై దాడికి పాల్పడినట్టు సమాచారం.దీంతో రోజు,రోజుకు అయోధ్యా నగర్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న అధికారులు అటువైపు చూడడం మానివేశారు.మరో రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మిస్తున్నారని అధికారులు జెసిబి తీసుకొని పడగొట్టటానికి వెళ్లడంతో నా ఇల్లు పడగొడితే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో అధికారులు అక్కడి నుంచి వెళ్ళిపోయారు.బాధితుడు మీడియా తో మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎంతెంత లంచం ఇచ్చింది పేర్లతో సహా చెప్పినా నేటివరకు చర్యలు శూన్యం.మరో వైపు అయోధ్యా నగర్ కు వెళ్ళాలంటే అధికారులకు భయమా,లెక్ లోపాయికారీ ఒప్పందాలతో అటువైపు వెళ్ళడం మానివేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏడాది క్రితం రైతు నగర్ వెళ్ళేదారిలో అనుమతులు లేవని వక్త్ బోర్డు అధికారులు,టౌన్ ప్లానింగ్,పోలీసుల ఆధ్వర్యంలో పలు కట్టడాలు పగలగొట్టి న విషయం అందరికీ తెలిసిందే.పడగొట్టి మున్నాళ్ళకే తిరిగి నిర్మాణాలు చేపట్టడం విశేషం.ఏసిబి,విజిలెన్స్ అధికారులు ఎన్నో అనుమతులు లేని కట్టడాలు గుర్తించినా రెండేళ్లు కావస్తున్నా అధికారులపై చర్యలు లేకపోవడంతో గతంలో ఒకొక్క ఫైల్ కు మూడు వేలు ఇచ్చే వారు. ఇప్పుడు మూడు వేలు పోయి ఒకొక్క ఫైల్ కు మనిషిని బట్టి 30 వేలు పై చిలుకు లంచం ఇస్తేనే ఒకే చేస్తున్నారని,లేకపోతే షాట్ ఫాల్ పెడుతున్నారని భాదితులు ఆరోపిస్తున్నారు.నంద్యాలలో ఇళ్ళు కట్టుకో వాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఇళ్లు కట్టుకునే వారికీ షాట్ ఫాల్ అంటేనే భయపడి కొందరు ఇళ్ళు కాట్టుకోవడమే మానివేశారు.ప్రజలు అయోధ్యా నగర్ ను ఆదర్శంగా తీసుకుంటే అధికారులకు, ప్రభుత్వానికి నష్టమే కదా...అంతేగా..అంతేగా.లక్షలు పెట్టీ కొన్న పోస్టులకు అధికారులు ఆ మాత్రం సంపాదించుకోవాలి?



# ధాన్యంలో దోపిడీ

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. కొన్ని పేరుకే అన్నట్లు నడుస్తుండగా, మరికొన్ని కొనుగోళ్ల ఊసే పట్టించుకోవడం లేదు. దీంతో ప్రైవేటు వ్యాపారుల ఇష్టారాజ్యమైంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందక అన్నదాతలు నష్టపోతున్నారు.

**ప్రభుత్వం నిధులిచ్చినా ఆసక్తి చూపని సిబ్బంది**

జిల్లాలో మొత్తం 32 కేంద్రాలు ఏర్పాటు చేయగా 15 రోజుల్లో కేవలం 4,459 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసినప్పటికీ పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ కొనుగోళ్లపై దృష్టి సారించడం లేదు. దీంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోంది.

**బస్తా రూ.1400, మూడు కేజీల తరుగు**

ప్రభుత్వం ప్రకటించిన ధర ప్రకారం ధాన్యం గ్రేడ్–1 రకం 75 కేజీల బస్తా రూ.1740, సాధారణ రకం రూ.1725కు కొనుగోలు చేయాల్సి ఉంది. కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో నడుస్తుంటే రైతులకు గిట్టుబాటు ధర లభించేది. కానీ అవి అలంకారప్రాయంగా మారాయి. ఇదేఅదనుగా భావించి ప్రైవేట్ వ్యాపారులు 75 కేజీల బస్తా రూ.1,400కు కొనుగోలు చేస్తున్నారు. మరో మూడు కేజీలు అదనంగా తరుగు కింద తీసుకుంటున్నారు. దీంతో బస్తాకు రూ.400మేర రైతులు నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల తీరు అధ్వానంగా మారడం పట్ల అన్నదాతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



**కొనుగోళ్లలో పొదుపు సంఘాల భాగస్వామ్యం నిల్**

ధాన్యం కొనుగోళ్లలో పొదుపు సంఘాల పాత్రను అధికారులు మరిచారు. గతంలో సీఎం చంద్రబాబు మహిళలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో 2014 నుంచి 2019 వరకు కొనుగోళ్ల బాధ్యతను అప్పగించారు. సొసైటీలు, పొదుపు సంఘాలు ముమ్మరంగా కొనుగోలు చేసినప్పుడు రైతులకు న్యాయం జరిగింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఏడాది నామమాత్రంగా పొదుపు సంఘాలకు కొనుగోలు బాధ్యత అప్పగించి ఆ తర్వాత పక్కన పెట్టారు. వారికి ఇవ్వాల్సిన కమీషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పొదుపు సంఘాలకు న్యాయం జరుగుతుందని మహిళలుఆశపడ్డారు. అయితే అధికారులు మాత్రం వైసీపీ విధానాలనే కొనసాగిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే పొదుపు సంఘాలను ధాన్యం కొనుగోళ్ల నుంచి పక్కనపెట్టారు. దీంతోపాటు ఈ ఏడాది ప్రభుత్వం తరఫున కొనుగోళ్లు పూర్తిగా మందగించటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. అవసరం కోసం ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితి గమనించి కొనుగోళ్లు ముమ్మరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## కాంగ్రెస్ పార్టీ కొత్త కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం

కాంగ్రెస్ పార్టీ ఆధునీకరణ దిశగా ఈ కార్యాలయ నిర్మాణం ఒక ప్రధానమైన ముందడుగుగా పార్టీ భావిస్తోంది. నూతన భవనం గురించి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, ఈ కార్యాలయం ఆధునాతన సౌకర్యాలతో రూపొందించబడినట్లు, ఇది పార్టీ పరిపాలన, వ్యూహాత్మక కార్యకలాపాలకు కేంద్రబిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కొత్త భవనం పార్టీ భవిష్యత్ దృక్పథాన్ని ప్రతిబింబించడంతో పాటు, దాని చారిత్రక వారసత్వానికి కూడా గుర్తుగా నిలుస్తుందని ఆయన వివరించారు.సోనియా గాంధీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో ఈ భవనం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని ఒక చారిత్రక ఘట్టంగా భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, కేంద్ర ఎన్నికల కమిటీ ప్రతినిధులు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాసనసభా నేతలు, పార్లమెంటు సభ్యులు, మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర మాజీ మంత్రులు తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ నూతన కార్యాలయం ఆధునిక అవసరాలను తీర్చగల సౌకర్యాలతో రూపొందించబడింది. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూనే, పార్టీ యొక్క నిరంతర పోరాటపటిమకు, దాని భవిష్యత్ దృక్పథానికి ప్రతీకగా నిలుస్తుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

## పుస్తకాల బరువు తగ్గించండి... నాణ్యత పెంచండి!:

పాఠశాల విద్య స్థాయిలో బాలలకు పుస్తకాల భారం తగ్గించి నాణ్యత పెంచేలా నూతన పాఠ్య ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. 2025–26 విద్యాసంవత్సరంలో కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక సమూల ప్రక్షాళనపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖాధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో 4 గంటలకు పైగా సుదీరంగా సమీక్షించారు.

ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలు చేపట్టాలని అన్నారు. స్కూలు ఎడ్యుకేషన్ లో జీవో నెం. 117కు ప్రత్యామ్నాయం విషయంలో ఎమ్మెల్యేలు, స్కూలు మేనేజ్ మెంట్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్లేస్కూలు పాలసీపై కూడా సమావేశంలో చర్చసాగింది.

పాఠ్యాంశాల్లో నైతికవిలువల అంశాలను ప్రవేశపెట్టడంతోపాటు సెమిస్టర్ వైజ్ గా వేర్వేరు టెక్ట్స్ బుక్స్ కాకుండా ఒకే పుస్తకాలు రెండుసెమిస్టర్ల పాఠ్యాంశాలు ఉండేలా రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించవచ్చని సూచించారు. ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా డిఎస్సీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో విధివిధానాలపై సమావేశంలో చర్చించారు.

**క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా ఫ్రేమ్ వర్క్**

యూనివర్సిటీల్లో క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా క్రెడిట్ ఫ్రేమ్ వర్క్, ఇంటర్న్ షిప్ లు ఉండాలని చెప్పారు. యూనివర్సిటీల వీసీల నియామకంలో అకడమిక్ ఎచీవ్ మెంట్స్, కరిక్యులమ్ డెవలప్ మెంట్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ స్ట్రాటజీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటయ్యే అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుల ఎంపికలో విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్లు, పాలసీ ఎక్స్ పర్ట్స్, రీసెర్చి నిపుణులకు స్థానం కల్పించాలన్నారు. వీసీలు, అడ్వయిజరీ కౌన్సిల్ నియామకాలను మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కరిక్యులమ్ రీస్ట్రక్చర్ సమయంలో సమర్థ్ ప్లాట్ ఫాం సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వర్సిటీల్లో హాస్టళ్ల పనితీరును మెరుగుపర్చేందుకు వెబ్ బేస్డ్ మెనూ, సజెషన్ బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. యూనివర్సిటీల్లో ప్రస్తుతం 36 శాతంగా ఉన్న గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియను 50 శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని, చెలెనింగ్ స్కాలర్ షిప్ ల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపికచేయాలని అన్నారు.

**మ్యాథ్స్ లో ఒకే పేపర్... బాటనీ, జువాలజీ కలిపి ఒకే పేపర్**

ఇంటర్మీడియట్ లో అకడమిక్ రోడ్ మ్యాప్, రివైజ్డ్ సిలబస్ %--% టెక్ట్స్ బుక్స్, అకడమిక్ క్యాలండర్ రూపకల్పన న్యూ సబ్జెక్ట్ కాంబినేషన్, మార్కింగ్ ప్యాట్రన్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్లుగా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదన్నారు. మ్యాథ్స్ లో ఒకే పేపర్, బాటనీ, జువాలజీలు కలిపి ఒకే పేపర్ ఉండేలా మార్పులు చేయడంపై చర్చ సాగింది.

అదేవిధంగా సీబీఎస్ఈలో మాదిరి ఇంటర్నల్ మార్కుల విధానం అమలుపై చర్చించారు. అదేవిధంగా ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ ను జనవరికల్లా పూర్తిచేసేలా క్యాలండర్ రూపొందించాలన్నారు. సంస్కరణలు తెచ్చేటప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి విద్యారంగ నిపుణులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు

## టిబెట్ పీఠభూమిలో భారీ భూకంపం.. 95 మంది మృతి

నేపాల్ సరిహద్దుకు సమీపంలో టిబెట్ పీఠభూమిలో నేటి ఉదయం భూకంపం సంభవించింది. టిబెట్ లోని షిజాంగ్ నగరానికి సమీపంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్ జీఎస్) గుర్తించింది.

ఒక్కసారిగా భూమి ఊగిపోవడంతో ప్రజలు ఇళ్లలోంచి పరుగులు తీశారు. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. భారీ భూకంపం తర్వాత టిబెట్ భూభాగంలో భూమి దాదాపు 50 సార్లు కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 5కి లోపే నమోదైంది.

కాగా, ఈ భూకంపం ప్రభావం భారత్ లోని ఉత్తరాది రాష్ట్రాల్లోనూ కనిపించింది. దేశ రాజధాని ఢిల్లీ పరిసర ప్రాంతాలు, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో స్వల్ప ప్రకంపనలు వచ్చాయి.

అటు, టిబెట్ లో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల తొలగింపు కొనసాగేకొద్దీ, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# నంద్యాల లో ప్రోటోకాల్ రగడ

**జిల్లా కేంద్రంలో రూరల్ తాహసిల్దార్ కార్యాలయం ప్రారంభం..**

**నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రోటోకాల్ వివాదం...**

**కార్యక్రమానికి పిలవడకపోవడంపై రెవిన్యూ అధికారులపై ఎమ్మెల్సీ ఆగ్రహం..**

నంద్యాల, జనవరి 7,పల్లె వెలుగు నంద్యాల రూరల్ తాహసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ ఇసాక్ భాషాను పిలువకపోవడం పై ప్రోటోకాల్ రగడ రాసుకుంది.. అధికారులు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా విషయంలో ప్రోటోకాల్ ను విస్మరించడం పట్ల పలువురు రాజ కీయ విశ్లేషకుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుంది. బుధ వారం నంద్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష్? చరణ్ లతో కలిసి రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్సీ కి కనీసం ఆహ్వానం అందలేదు. ప్రోటోకాల్ పాటించక పోవడంపై ఇసాక్ బాషా రెవిన్యూ అధికారుల తీరుపైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రోటోకాల్ విషయం పైన ఎమ్మెల్సీ ఇసాక్ బాషాను పలుకరించగా శాసనమండలి ప్రావిలైజ్ కమిటీకి పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలి చైర్మన్ ద ృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్సీ ఇసాక్ భాష వెల్లడించారు. ఈ వివాదంపై ఎమ్మెల్సీ ఇసాక్ భాషతో రెవెన్యూ వర్గాలు సంప్రదింంపులు



జరుపగా రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్సీ ఇసాక్ భాష ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.



**విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ప్రధాని రావడం సిగ్గుచేటు.**

**సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన.**

## మోడీ గో బ్యాక్..

నంద్యాల, జనవరి 07, పల్లె వెలుగు

రాష్టానికి ఏమి చేశారని ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నారని,రాష్టానికి ద్రోహం చేసిన మోడీ తెలుగు ప్రజలకు క్షేమాపణలు చేప్పి ఏపీలో అడుగు పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ అన్నారు. రాష్టంలో పర్యటించే అర్హత మోడీకి లేదని ప్రధాని చర్యలను రమేష్ కుమార్ దుయ్యబట్టారు.రాష్ట్రానికి బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందరరేగా ఏపీకి పార్లమెంట్లో విభజన సందరరేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాయలసీమకు బుందేల?ండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని, విశాఖ పట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రావడం సరైంది కాదని, ప్రధాని మోడీ పర్యటన ను నిరసిస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ శ్రేణులు, అభిమానులు నిరసన చేపట్టారు.

ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు సిపిఎం సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు పి నరసింహ వెన్న బాల వెంకట్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,మండల నాయకులు హుస్సేన్ వలి, ప్రజా సంఘాల నాయకులు సుబ్బరాయుడు, లతోపాటు సిపిఎం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలో రాకముందు రాష్ట్రాన్ని పార్లమెంట్లో విభజించే సందరరేలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా 15 సంవత్సరాల పాటు ఇస్తామని, రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని, రాష్ట్రానికి మణిహారం లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోమని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని శంకుస్థాపనకు ప్రధాని మోడీ నీరు, మట్టి ఇచ్చి వెళ్లిపోయారని, నాటి నుండి నేటి వరకు విభజన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోగా మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం సిగ్గుచేటన్నారు. జిఎస్టి నుండి వసూలు చేసిన రాష్ట్ర వాటాను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రానికి ఏమైనా నిధులు ఇమ్మని అడిగితే అప్పుల రూపంలో ఇస్తూ రాష్ట్ర అభివ ృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని, అప్పుల ఊబిలో కూరుకు పోయేలా చేయడం తగదని, గత పది ఏళ్ల కాలంలో అధికారంలో ఉన్న టిడిపి, వైసిపిలు రాష్ట్ర అభివ ృద్ధి కోసం క ృషి చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏది చెప్తే దానికి తల ఊపుతూ, ఏ చట్టం అమలు చేయమంటే దాన్ని తూ.చా తప్పకుండా అమలు చేయడం జరిగిందని, రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేస్తామని ఎన్నికలలో ఇస్తున్న మాటలను ఎన్నికల తర్వాత కేంద్రం పై పోరాటం చేయకుండా తమపై ఉన్న కేసులను ముందుకు సాగకుండా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారని, రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడి రాష్ట్ర అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని, అధికార టిడిపి, జనసేన, ప్రతిపక్షంలో ఉన్న వైసిపి పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు

## కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వండి

**ఏఓ పవన్ కుమార్...**

**నంద్యాల ఎల్.డి.ఎం.రవీంద్ర..**



వెలుగోడు జనవరి 07పల్లె వెలుగు వెలుగోడు మండలం స్థానిక స్టేట్ బ్యాంకు ఏపీజీబీ కె నరా కేడీసీసీ బ్యాంకు మేనేజర్ లను కలిసి కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మరియు నంద్యాల జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్ర కోరారు. వారు మాట్లాడుతూ ఇప్పటివరకు పంట రుణం పొందని కౌలు రైతులు వెంటనే సేవింగ్ ఖాతా ఉన్న సంబంధిత బ్యాంక్ నందు అప్లికేషన్ అందించి తద్వారా పంట రుణాలు పొందాలని రైతులను కోరారు. ఈనెల 8, 9వ తేదీన అన్ని గ్రామాలలో కౌలు పంట రుణాల కోసం సదస్సు నిర్వహిస్తున్నామని కావున రైతులు ఈ సదస్సులను ఉపయోగించుకొని పంట రుణాలు పొందాలని తెలిపారు. కౌలు రైతులు తమ ఆధార్ సీసీఆర్సీ–కౌలు గుర్తింపు కార్డు తీసుకొని సదస్సులో పాల్గొన్న బ్యాంకు కరెస్పాండెంట్ కి అందజేయ వలసిందిగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి రామక ృష? వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిఎన్ఎమ్) నర్సింగ్ పరీక్ష హాల్ తనిఖీ

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా. కె.వెంకటేశ్వర్లు,**



కర్నూలు పల్లె వెలుగు ...కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల %+చీవీ% (జిఎన్ఎమ్) నర్సింగ్ ఎగ్జామ్ జరుగుతున్న ఐదు కేంద్రాలు వద్ద తనిఖీ చేసినట్లు తెలిపారు, అనంతరం ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక మెడికల్ ఆఫీసర్ ను అబ్జర్వర్ గా నియమించి కాపీలు జరగకుండా పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



## కేసుల దృష్ట్యా ఆస్పత్రిలోని వైరస్‌ను ఎదుర్కోవడానికి ముందుజాగ్రత్త చర్యలు






**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోని ఒల్డ్ గైనిక్ విభాగంలో 20 పడకల వైరస్ విభాగం ఏర్పాటు**

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**

**ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదు ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.**

కర్నూలు పల్లె వెలుగు... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఒల్డ్ గైనిక్ విభాగం లో 20 పడకల తో అన్ని సదుపాయాలతో వార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఆసుపత్రిలో ఎక్సుర్ట్ కమిటీ 6 మంది వైద్యులతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

అందులో

1. మైక్రో బయాలజీ హెచ్ ఓ డి, డా.రేణుక దేవి
2. ఎస్ పి ఎం డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, డా.సుధా కుమారి
3. పీడియాట్రిక్ హెచ్ఓడి, డా.విజయనంద్ బాబు,
4. జనరల్ మెడిసిన్ డా. ఇక్బాల్ హుస్సేన్,
5. పర్మనాలజీ మెడిసిన్ డా.శ్రీకాంత్
6. అనస్తీషియా హెచ్ ఓ డి, డా.విశాల

నియమిసు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆసుపత్రి నందు అవసరమైన మందులు మరియు వైద్య పరికరాలు, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం జరిగింది అని అన్నారు.కేసుల ద ృష్ట్యా ఆస్పత్రిలోని వైరస్‌ను ఎదుర్కోవడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎలాంటి వైరస్ కేసు నమోదు కాలేదని అని అన్నారు.ఆసుపత్రిలో %ఎవీూఎ% వైరస్ పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పల్మోనాలజీ, అనస్థీషియా, జనరల్ మెడిసిన్, మరియు మైక్రోబయాలజీ, ఎస్ పి ఎం, పీడియాట్రి ఫ్యాకల్టీతో కూడిన ఎక్సుర్ట్ కమిటీ టీం ను రెడీ చేసి, ఫ్యాకల్టీ వైద్యులు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు.

**పత్రికాముఖంగా ప్రజలకు విన్నపం**

ప్రజలు ప్రతి ఒక్కరూ మాస్కులు మరియు శానిటైజర్ లను ఉపయోగించవలసిన గా కోరడం జరిగింది అనంతరం వీలైనంతవరకు ఈ వైరస్ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంటలు, డా.సీతారామయ్య, డా. శ్రీరాములు, ఆసుపత్రి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, మైక్రో బయాలజీ హెచ్ ఓ డి, డా.రేణుక దేవి, అనస్తీషియా ప్రొఫెసర్, డా.సుధీర్, పల్మనాలజీ హెచ్ ఓ డి, డా. శ్రీకాంత్ జనరల్ మెడిసిన్ డా.ధమమ్ శ్రీనివాసులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగంజన్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు

## నర్సింగ్ సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వహిస్తే వారిపై చర్యలు తప్పవు

**ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నర్సింగ్ సేవలు అందించండి**

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా. కె.వెంకటేశ్వర్లు,**

కర్నూలు పల్లె వెలుగు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కానారేన్స్ హాల్ లో పలు విభాగాలలో ఉండే నర్సింగ్ స్టాఫ్ మరియు హెడ్ నర్స్, వార్డ్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించి పేషెంట్లకు అందుతున్న ట్రీట్మెంట్ మరియు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నర్సింగ్ సేవలు కీలకమని అన్నారు.

ఆసుపత్రిలో పలు విభాగాలలో ఉండే నర్సింగ్ సిబ్బంది ప్రతిరోజు ఆయా విభాగాలలో డాక్టర్స్ తో పాటు రౌండ్స్ లో పాల్గొనాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.ఆసుపత్రిలోని పేషంట్లకు మర్యాదపూర్వకంగా పలకరించి వారికి మెరుగైన వైద్య సేవలందించుటలో పాలుపంచుకోవాలని నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు.

ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఉండే నర్సింగ్ సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా. శ్రీరాములు, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, పి.సింధు సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, న్యూ దయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా. కె .వెంకటేశ్వర్లు, తెలిపారు



## కొత్తపల్లి గ్రామ పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

కొత్తపల్లి: జనవరి 07పల్లె వెలుగు మండల కేంద్రం సమీపంలోని పంటపొలాల్లో ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.ఆంజనేయ మండల వ్యవసాయాధికారి కె.మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కంది పంటలో సస్యరక్షణ పద్ధతుల ద్వారా పురుగులను నివారించుకోవచ్చుచని. ఎండుతెగులు నివారణ కూడా చేసుకోవచ్చునన్నారు. దీని నివారణకు లీటర్ నీటికి 3 గ్రాముల చొప్పున కాపర్ ఆక్సీక్లోరైడ్ను మొదల్లు తడిచేవరకు పిచికారి చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఖరీప్ సీజన్లో కందిపంటలను సాగుచేసుకున్న రైతులు సంబంధిత రైతుసేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ. గ్రామ వ్యవసాయ సహాయకులు ఇమ్రాన్, రైతులు పాల్గొన్నారు.



# తల్లికి వందనం పథకం మరిచిన టీ డి పి ప్రభుత్వం





**కాంగ్రెస్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో పాత బస్టాండ్ మీదుగా ర్యాలీ గా డోన్ ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా**

**మతాలు, కులాల పేరుతో రాజకీయం చేస్తూ, ప్రవేటికరణ పేరుతో రిజర్వేషన్ లు ఎత్తి వేసే కుట్ర బీజేపీ చేస్తున్నది**

**ఎస్సి, ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్రతో,తల్లికి వందనం అమలుకు వెనుకడుగు వేస్తున్న ప్రభుత్వం**

**బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు విజయభాస్కర్, ఎంఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం .శివన్న, ఆర్ఎస్ఎఫ్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ చిరంజీవి ఆరోపణ**

**రెవిన్యూ డివిజనల్ అధికారి కి వినతి పత్రం అందజేత**

పల్లె వెలుగు డిసెంబర్ 07 డోన్ పట్టణములో కాంగ్రెస్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్, ఎంఎస్ఎఫ్, ఆర్ఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో లో తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలనీ పట్టణములో ర్యాలీ చేస్తూ స్థానిక డోన్ ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం డోన్ రెవిన్యూ డివిజనల్ అధికారి కి వినతి పత్రం అందచేయడం జరిగింది. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు విజయభాస్కర్, ఎంఎస్ఎఫ్ మహాజన స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం .శివన్న , ఆర్ఎస్ఎఫ్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ చిరంజీవి లు ఏర్పాటు చేసిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం సమన్వయ కర్త ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,మద్దతు ప్రకటించి, ప్రసంగించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు తల్లికి వందనం పథకం కింద అందజేస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే తల్లికి వందనం మరచి వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామని చెప్పడం చాలా బాధాకరమైన విషయమని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఎంత నిర్లక్షంగా వ్యవహారిస్తున్నదని మనకి ఈ సందరరేగా అర్థమవుతుంది. ఎందుకంటే విద్యార్థుల భవిష్యత్తు రేపటి భావితరాల భవిష్యత్తు అని ఈ కూటమి ప్రభుత్వం వేదికల పైన బహిరంగంగా చెప్పడానికి మాటలకే పరిమితమయ్యాయి కానీ విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదు అని, ఈ సందరరేగా వారు విమర్శించారు. దేశములో మతాలు, కులాల పేరుతో రాజకియం చేస్తూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు రంగానికి అప్పగిస్తూ, రిజర్వేషన్ లు తీసి వేయాలానే, ఎస్సి ఎస్టీ, బీసీ, మైనారిటీ లను ఉన్నత విద్యకు దూరం చేయాలనే ఈ బీజేపీ కుట్ర చేస్తున్నదని, అందులో భాగమే ఈ కూటమి ప్రభుత్వం రాష్ట్రములో విద్యార్థులకు తల్లికి వందనం ఇవ్వకుండా వెనుకడుగు వేస్తున్నదని వారు విమర్శించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులను ద ృష్టిలో ఉంచుకొని విద్యార్థుల కు ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ హామీ అయితే ప్రజలకు ఇచ్చారో వాటిని మాత్రం అమలు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు మహాధర్నాలకు పూనుకుంటామని ఈ సందరరేగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గం సమన్వయ కర్త ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు విజయభాస్కర్,ఎంఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం శివన్న, ఆర్ఎస్ఎఫ్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ చిరంజీవి, ఆర్.జయరాం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ గోపి నాథ రావ్,కాంగ్రెస్ పార్టీ డోన్ పట్టణ అధ్యక్షులు పి హనుమాన్,ఖాజా, మనోజ్, హరినాథ్, రాజు, భార్గవ్, మరియు విద్యార్థినీలు తదితరులుపాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉంచండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చిగురు**




తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు నగరంలోని అన్నా క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉంచి, నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో స్విమ్స్ కూడలి, న్యూ బాలాజి కాలని, ముత్యాలరెడ్డి పల్లి, ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద నాలుగు అన్నా క్యాంటీన్లు నిర్వహిస్తున్న విషయం విదితమే. మంగళవారం మధ్యాహ్నం ఈ అన్నా క్యాంటీన్లను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి, ప్రజలకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది ప్రతి నిత్యం అన్నా క్యాంటీన్లు పరిశీలించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ఆ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. మహేష్, సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఉపయోగకరం..






## మినుములో సస్యరక్షణ చర్యలు చేపట్టండి ఏఓ ..

వెలుగోడు జనవరి 07 పల్లె వెలుగు మోత్కూరు మాధవరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్షేత్రస్థాయిలో మినుము మొక్కజొన్న పైరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రబిలో సాగుచేసిన వివిధ పంటలు ఈ–పంట నందు నమోదు చేసుకోవాలని, పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట వేమా అకాల వాతావరణ పరిస్థితుల్లో ఇన్పుట్ సబ్సిడీ పంట కొనుగోలు మరే ఇతర ప్రభుత్వ సబ్సిడీలు వర్తిస్తాయి. మినుము పంటలో వైరస్ తెగుళ్ళ యజమాన్యం చేపట్టాలి, తెగులును కలగచేసే వైరస్ కలుపు మొక్కలు తెగులు సోకిన ఇతర పంట మొక్కల నుండి తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెంది అధిక నష్టం కలుగజేస్తుంది, ఈ తెగులు జెమినీ వైరస్ వలన కలుగుతుంది తెగులు సోకిన మొక్క ఆకులపై పసుపు ఆకుపచ్చ రంగుల మచ్చలు కనబడతాయి అందువల్లనే దీనికి మొజాయిక్ అనే పేరు వచ్చింది. వీటి నివారణకు ఎకరాకు 20 పసుపు రంగు జిగురు అట్టలను ఉంచితే తెల్లదోమ ఉనికి ఉదిరితే అంచనా వేసుకోవచ్చు అంతర్వాహిక కీటకనాసినులైన ఎసిఫేట్ 1.0 గ్రా లేదా ప్రొఫెనోపాస్ 1.5 మిలీ లేదా

ఎసిటామీప్రిడ్ 0.2 గ్రా లేదా థయో మిథాక్సామ్ 0.2 గ్రా లేదా డైమిథోయేట్ 2.0 మిలీ లేదా మిథైల్ డెమోటాన్ 2.0 మిలీ ఏదైనా ఒక దానిని ఒక లీటర్ నీటికి కలిపి తెల్లదోమ తీవ్రతను బట్టి మందును మార్చి మార్చి వారం నుంచి 10 రోజులు పిచికారి చేయాలని ఏఓ పవన్ తెలిపారు.

**తామర పురుగులు:** ఈ వైరస్ తెగులు వర్ష భావ పరిస్థితులలో ఎక్కువగా ఉంటుంది ఇది తామర పురుగుల ద్వారా ఒక మొక్క నుండి వేరొక మొక్కకు వ్యాప్తి చెందుతుంది తెగులు ఆశించిన మొక్కలలో ఆకులు అంచులు వెనుకకు ముడుచుకొని మెలికలు తిరిగి గెడిసబారి రాలిపోతాయి ఆకులు అడుగుభాగం లోని ఈనెలు రక్త వరా?న్ని పోలి ఉంటాయి లేత దశలో వ్యాధి సోకినట్లయితే తలలు మాడిపోయి విడస భారీ మొక్కలు ఎండిపోతాయి. వీటి నివారణకు ఎకరాకు 20 నీలిరంగు జిగురు అట్టలను ఉంచితే పురుగు ఉనికి కుదిరితే అంచనా వేసుకోవచ్చు ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా ప్రొఫెనోపాస్ 1.5 మిల్లీలీటర్లు లేదా ఎసిటామీప్రిడ్ 0.2 గ్రాలేదా థయో మిథాక్సామ్ 0.2 గ్రా లేదా డైమిథోయేట్ 2.0 మిలి మందును ఒక లీటర్ నీటికి కలిపి తామర పురుగులు ఉధ ృతి బట్టి వారం నుంచి పది రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారి చేయాలి. పైరు పూత దశలో ఉన్నప్పుడు తామర పురుగులను ఉధ ృతి ఎక్కువగా ఉన్నట్లయితే స్పైనోసార్ 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే తామర పురుగులతో పాటు మారుకా మచ్చల పురుగును కూడా నివారించవచ్చు. వైరస్ తెగులు పేను బంక ఆశించిన మొక్కలలో ఆకులు కాడలు ఆకులు పెద్దవిగా అయ్యి ఆకుపై ఉబ్బెత్తుగా ముడతలు పడి సీతాఫలం కాయలాగా కనబడుతుంది ఆకులు ముదురు ఆకుపచ్చ రంగుకు మారుతాయి ఈ తెగులు సోకిన మొక్కలలో పూత పిందె అభివ ృద్ధి చెందక కాయలు ఏర్పడవు ఈ తెగలు 70% వరకు విత్తనం ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది కనుక తెగులు సోకిన పంట నుండి విత్తనం సేకరించుకోవాలి. తెగులు వ్యాప్తికి కారణమైన పేను బంక పురుగులను నివారించాలి, పేను బంక నివారణకు పైన కనపరిచిన మందులను మాత్రమే వాడాలి అని ఏవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు ఏఈఓ సుధారాణి వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు

## నవ్యాంధ్ర విద్యార్థి యువజన సంఘాల జేఏసీ న్యూ ఇయర్ క్యాలెండర్ను ఆవిష్కరించిన పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే చరితరెడ్డి మాట్లాడుతూ ఓర్వకల్ మండలంలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ అయ్య స్వామి, ఏపీ నిరుద్యోగుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీరాములు, రాయలసీమ స్టూడెంట్ జేఏసీ అధ్యక్షులు కోనేటి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ బి నరసింహరాజు, దేశ పౌరు రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

దొర్నిపాడు జనవరి 7 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామానికి చెందిన నందగారిశంకరయ్య అనే బాధితునికి కాలు ఆపరేషన్ చేయించుకున్నందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 25,000 వేల రూపాయల చెక్కును ఆర్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకోవాల నే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెక్కులను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు ఎమ్మెల్యే సహకారంతో మా కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 25 వేల రూపాయలు రావడం ఆనందంగా ఉందన్నారు ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకుక ృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హరి ,టిడిపి నాయకులు వాసు ,అంజి ,శేఖర్ పాల్గొన్నారు



# రైతుల సమస్యలను పరిష్కరించుకోండి



**-కొత్తపల్లిలో రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహణ**

**-ముగిసిన రెవెన్యూ గ్రామ సదస్సులు**

కొత్తపల్లి: జనవరి 07 పల్లె వెలుగు రైతుల గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఉమారాణి, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ గ్రామ సదస్సు గ్రామసభ నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులు వారి భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. అందులో భాగంగా నిర్వహించిన రెవెన్యు సదస్సులో 8 మంది రైతుల నుంచి భూమి కొలతల, 6 మంది. రైతులు పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుకోసం వినతులు పెట్టుకున్నారన్నారు. వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తామన్నారు. మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుతో మండలంలో రెవెన్యూ గ్రామ సదస్సులు ముగిశాయని వెల్లడించారు.” కార్యక్రమంలో మండల సర్వేయర్ అనూషరాణి, వీఆర్వోలు బాబుమియా, వేణుగోపాలు, రామసుబ్బయ్య, అశోక్, గ్రామ సర్వేయర్ అబ్దుల్ మన్నన్, రైతులు పాల్గొన్నారు.



# పండిట్ నెహ్రూ బస్టాండ్ లోజరిగిన దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్

## వారి వద్ద నుండి.45 వేల రూపాయలు విలువైన రెండు బట్టల బెల్స్ స్వాధీనం.

విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు
విజయవాడ క ృష?లంక ఏరియాకు చెందిన ఫిర్యాది గత ఎనిమిది సంవత్సరాలుగా ఆటోనగర్ బస్ టెర్మినల్ నందు డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు, ప్రతి రోజూలాగా ది.19.12.2024 తేదిన ఆటో నగర్ నుండి హైదరాబాదు వెళ్ళడానికి బయలుదేరి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోనికి వచ్చి ఆర్.టి.సి.కార్గో పార్సిల్ కౌంటర్ లో హైదరాబాదు కు తీసుకువెళ్లాల్సిన స్టాక్ వేసుకుని పాసింజర్ లను ఎక్కించుకుని హైదరాబాద్ వెళుతున్న సమయంలో బస్ స్టాండ్ బయట కొందరు బస్ ఆపి ఎక్కినట్లు ఆ సమయంలో వారి లగేజ్ వెనుక డిక్కీలో పెడుతున్న సమయంలో పార్సిల్ కౌంటర్ నందు వేసుకున్న స్టాక్ లోని రెండు బట్టల బెల్స్ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలుసుకుని వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి అనంతరం హైదరాబాద్ వెళ్లి తిరిగి విజయవాడ వచ్చినట్లు అనంతరం ది.23.12.2024 తేదిన క ృష? లంక పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదుపై క ృష? లంక పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించి త్వరితగతిన చేదించి నిందితులను అరెస్ట్ చేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ క్రైమ్స్ కే.తిరుమలేశ్వర రెడ్డి ఐపిఎస్, సూచనలతో, క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం. రాజా రావు పర్య వేక్షణలో, క్రైమ్ ఏ.సి.పి. సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం క ృష?లంక ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.నాగరాజు గార్లు వారి వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బ ృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిచుకుని అనుమానితులు మరియు పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో దర్యాప్తు బ ృందాలకు రాబడిన సమాచారం మేరకు నిన్న ది.06.01.2025 తేదిన సాయంత్రం సమయంలో పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎరైవల్ బ్లాక్ వద్ద నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్దనుండి చోరీ సొత్తు స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితుల వివరాలు:లి1. తెలంగాణా, మేహబూబాద్ జిల్లా, నరసింహుల పేట ఏరియాకు చెందిన బుక్యా బాలు (35 సం.)

2. తెలంగాణా, మేహబూబాద్ జిల్లా, నరసింహుల పేట ఏరియాకు చెందిన బుక్యా హరిక ృష? (22 సం.)

3. తెలంగాణా, మేహబూబాద్ జిల్లా, నరసింహుల పేట ఏరియాకు చెందిన గుగులోతు కళ్యాణ్ (20 సం.)

4. తెలంగాణా, మేహబూబాద్ జిల్లా, నరసింహుల పేట ఏరియాకు చెందినబుక్యా రమేష్ (35 సం.)

వివరాల్లోకెళ్తే..... నిందితులు అందరూ తెలంగాణా రాష్ట్రం, మేహబూబాద్ జిల్లా, నరసింహుల పేట, పకీరా తండా గ్రామానికి చెందిన వారు వీరు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవించేవారు. ఈ క్రమంలో జల్సాలకు అలవాటు పడి, వారి జల్సాలకు సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలని నిర?యించుకున్నారు.అనుకున్నదే తడవుగా ఎక్కువగా రద్దీగా ఉండే ప్రాంతాలలో మనుషులను ఏమార్చి వారి వస్తువులను దొంగిలించాలని అనుకున్నారు. ఎక్కువ రద్దీగా ఉండే ప్రదేశాలైన బస్ స్టాండ్ లను ఎంచుకుని బస్సులలో వెనుక డిక్కీ లలో వేసిన వస్తువులను డ్రైవర్ లకు కండక్టర్ లకు తెలియకుండా దొంగతనం చేస్తారు. వీరిలో బుక్యా బాలు మరియు బుక్యా రమేష్ లపై నరసింహుల పేట పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ సస్పెక్ట్ షీట్స్ కలవు. వీరు గతంలో పలు దొంగతనాల కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్లి వచ్చినారు. అనంతరం కూడా వారు దొంగతనాలు మనకుండా చేస్తున్నారు. వీరితోపాటు వీరి దగ్గరి బంధువులైన మరో ఇద్దరినీ బుక్యా హరిక ృష? మరియు గుగులోతు కళ్యాణ్ లను చేర్చుకుని దొంగాతనాలు చేయడం జరుగుతుంది. వీరిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలోని గుంటూరు, ఖమ్మం, నేలకొండపల్లి,



కూసుమంచి, మహబూబాబాద్, హనుమకొండ, కాన్పూర్, కేంప్లల్లి, బద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మర్రిపెడ పోలీస్ స్టేషన్ల పరిదిలో పలు దొంగతనం కేసులు కలవు.

ఈ క్రమంలో ది.19.12.2024 తేదీన కూడా ఏదైనా కొత్త ప్రదేశంలో దొంగతనం చేద్దామని విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ కు వచ్చి రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో హైదరాబాద్ వెళ్ళే బస్ లో బట్టల బెల్స్ వేయడాన్ని గమనించారు. వెంటనే వాటిని దొంగతనం చేయాలని నిర?యించుకుని దాని వెనకాలే వెళ్లి డ్రైవర్ బస్సులోకి ప్రయానికులను ఎక్కించుకునే సమయంలో ఒకడు బస్సు క్లీనర్ లాగాఅక్కడే తిరుగుతూ డిక్కీలో ఉన్న రెండు బెల్స్ లను దొంగిలించి తీసుకు వెళ్ళిపోయారు. పద్మావతి ఘాట్ సమీపంలో వాటిని దాచిపెట్టి అక్కడ నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లి ట్రైన్ ఎక్కి వారి ఊరు వెళ్ళిపోయారు. ఈ క్రమంలో ది.06.01.2025 తేదిన వారు దాచి పెట్టిన వాటిని తీసుకుని టూరిస్ట్ ప్రదేశం అయిన విజయవాడ శనీశ్వర స్వామీ టెంపుల్ పరిసర ప్రాంతాలలో అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయి అనుకుని వచ్చిన సమయంలో క ృష? లంక మరియు సి.సి.ఎస్.వారి ప్రత్యేక బ ృందాలకు రాబడిన సమాచారం మేరకు అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసును అతి తక్కువ సమయంలో చేదించడంలో కీలకంగా వ్యవహరించిన సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం గారు, క ృష?లంక ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.నాగరాజుగార్లను మరియు వారి సిబ్బందిని నగర్ పోలీస్ కమిషనర్ అభినందించారు

# పక్షవాతంతో బెడ్ కు పరిమితమైన పెన్ననర్ల ఎంపికను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు పక్షవాతంతో మంచానికి, కుర్చీకి పరిమితమైన పెన్ననర్ల ఎంపికను మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్ రేగా కమిషనర్ మాట్లాడుతూ పక్షవాతంతో ను, ఏదైనా ప్రమాదవశాత్తు, 80 శాతం వికలత్వం ఉన్న వారికి 15000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించిందని అన్నారు. ముఖ్యంగా మంచానికి, వీల్ చైర్లకు పరిమితమైన వారికి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో 52 మంది ఉన్నారన్నారు. వీరి పెన్షన్ ను పెంచేందుకు మరోమారు ఒక ఆర్థో పెడిసియన్, ఒక జనరల్ మెడిసినర్, ఒక మెడికల్ ఆఫీసర్ల తో కూడిన బ ృందంతో తనిఖీ చేస్తున్నామని అన్నారు. వీరి ఎంపిక పూర్తి అయిన తరువాత ప్రభుత్వం 15వేల రూపాయల పెన్షన్ ఇస్తుందని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వైద్యుల బ ృందం, సచివాలయ కార్యదర్శులు, అన్నారు.



# నంద్యాల రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి



నంద్యాల ప్రతినిధి. జనవరి 07 . పల్లె వెలుగు ):జనాభా ప్రాతిపదికన మేరకు నంద్యాల అర్బన్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సత్వర రెవెన్యూ సర్వీసుల సౌలభ్యం కొరకు రెండు భాగాలుగా విభజించి రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం స్థానిక అర్బన్ తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటైన రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష? చరణ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్ రేగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం జిల్లా కేంద్రమైన తర్వాత జనాభా అధికమైన నేపథ్యంలో రూరల్, అర్బన్ మండలాలుగా విభజించి



ప్రజలకు రెవెన్యూ సర్వీసులను సరళీతరం చేసేందుకు రూరల్ తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతంలో నంద్యాల పట్టణ కేంద్రంలో అనేక మంది మేధావులు, అధికారులు పనిచేసి అభివ ృద్ధి చేశారన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి అన్ని కార్యాలయాలు ఒకే ప్రదేశానికి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాయలసీమ జిల్లాలలో నంద్యాల జిల్లాకు మంచి పేరు ఉందని ప్రజలు, అధికారులు సహకరించి జిల్లాను అభివ ృద్ధి చేయాలని మంత్రి ఈ సందర్ రేగా కోరారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల మండలంలో 20 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని భూ సంబంధిత దరఖాస్తులు, ఇతర సర్వీసులకు సంబంధించిన అంశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో నంద్యాల రూరల్ మండల ఏర్పాటుకు నిమిత్తం ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా నంద్యాల అర్బన్ తాసిల్దార్ కార్యాలయ భవన ప్రాంగణంలోనే రూరల్ మండల కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. రూరల్ మండల కార్యాలయ పరిధిలో 13 రెవెన్యూ గ్రామాలు వస్తాయన్నారు. మండల పరిధిలోని సచివాలయాలను కూడా అనుసంధానం చేసి అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కార్యాలయ ఆవరణలో మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు

# విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ప్రధాని రావడం సిగ్గుచేటు

## -పీఎం మోడీ గో బ్యాక్ అంటూ సిపిఎం నిరసన

నంద్యాల ప్రతినిధి. జనవరి 07 పల్లె వెలుగు ):రాష్ట్రానికి రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్ రేగా ఏపీకి పార్లమెంట్లో విభజన సందర్ రేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాయలసీమకు బుందేల?ండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని, విశాఖ పట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రావడం సరైంది కాదని, ప్రధాని మోడీ పర్యటన వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు సిపిఎం సీనియర్ నాయకులుతోట మద్దులు,ఏ రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు పి నరసింహ విన్న బాల వెంకట్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,మండల నాయకులు హుస్సేన్ వలి, ప్రజా సంఘాల నాయకులు సుబ్బరాయుడు, లతోపాటు పార్టీ కార్యకర్తలు 60మంది పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలో రాకముందు రాష్ట్రాన్ని పార్లమెంట్లో విభజించే సందర్ రేలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా 15 సంవత్సరాల పాటు ఇస్తామని, రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని, రాష్ట్రానికి మణిహారం లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోమని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని శంకుస్థాపనకు ప్రధాని మోడీ నీరు, మట్టి ఇచ్చి వెళ్లిపోయారని, నాటి నుండి నేటి వరకు విభజన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోగా మళ్లీ ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం సిగ్గుచేటని అన్నారు. అంతేకాకుండా జిఎస్టి నుండి వసూలు చేసిన రాష్ట్ర వాటాను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రానికి ఏమైనా నిధులు ఇమ్మని అడిగితే అప్పుల రూపంలో ఇస్తూ రాష్ట్ర అభివ ృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని, అప్పుల ఊబిలో కూరుకు పోయేలా చేయడం తగదని, గత పది ఏళ్ల కాలంలో అధికారంలో ఉన్న టిడిపి, వైసిపిలు రాష్ట్ర అభివ ృద్ధి కోసం క ృషి చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏది చెప్తే దానికి తల ఊపుతూ, ఏ చట్టం అమలు చేయమంటే దాన్ని తూ.చా తప్పకుండా అమలు చేయడం జరిగిందని, రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేస్తామని ఎన్నికలలో ఇస్తున్న మాటలను ఎన్నికల తర్వాత కేంద్రం పై పోరాటం చేయకుండా తమపై ఉన్న కేసులను ముందుకు సాగకుండా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారని, రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడి రాష్ట్ర అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని, అధికార టిడిపి, జనసేన, ప్రతిపక్షంలో ఉన్న వైసిపి పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు.



# శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే






జూపాడుబంగ్లా. జనవరి 07 . పల్లె వెలుగు :పారుమంచాలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి అని, మానవీయ విలువలకు పట్టం కట్టిన శ్రీమద్రామాయణం యావత్ స ృష్టి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన శ్రీమద్రామాయణం - మానవీయవిలువలు అనే అంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు పాల రాముడు, పి. శివారెడ్డి, పి.లోకేశ్వర రెడ్డి, కె.జనార్ధన రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, పాపయ్యాచారి, సి.చెన్నప్ప ఎస్.వెంకటస్వామి, వి.హరి, నాయుడు, సి.వెంకట రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వినూత్న ప్రాజెక్టులు



జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు** జిల్లాలోని వివిధ వర్గాల మహిళల మెరుగైన జీవనోపాధికి వినూత్న ప్రాజెక్టులు అమలుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామీణ్ ఫౌండేషన్ ప్రతినిధులను సూచించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో మహిళల ఉపాధికి అవసరమైన ప్రాజెక్టులపై గ్రామీణ్ ఫౌండేషన్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న వర్గాల మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వినూత్న ప్రాజెక్టులను అమలు చేయడంతో పాటు, అవసరమైన శిక్షణను అందించాలని సూచించారు. వాటి ద్వారా ఆదాయ మార్గాలు మెండుగా ఉండాలన్నారు. జిల్లాలో వర్మీ కంపోస్ట్ ఎగుమతులకు అవసరమైన సహాయాన్ని అందించడం, డ్రోన్లు ఎగరవేయడానికి అవసరమైన శిక్షణ, డ్రోన్ లను సమకూర్చడం, డిజిటల్ ఫైనాన్స్ అవకాశాన్ని పెంచడం తదితర ప్రాజెక్టుల రూపకల్పనకు ఆలోచన చేసి అమలకు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఎస్ హెచ్ జి గ్రూపులో చురుకైన పాత్ర పోషిస్తున్నాయని, వారి ద్వారా జిల్లా నుండి మారుమూల గ్రామ ప్రాంతం వరకు వేగవంతమైన చర్యలు చేపట్టవచ్చు అని ఈ సందరరేగా స్పష్టం చేశారు. ప్రస్తుతం డ్రోన్లు వినియోగం పంటల సాగులో అదుతే ఫలితాలను ఇవ్వనున్నాయని, తక్కువ ఖర్చు, పెట్టుబడితో పంటల సస్యరక్షణ చర్యలకు ఉపయోగపడతాయన్నారు. పంటల సాగుకు వ్యవసాయ కూలీల కొరత ఎక్కువగా ఉందని, లోటు భర్తీకి మహిళలను ప్రోత్సహించి డ్రోన్స్ వినియోగానికి శిక్షణను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాల్వలో, డ్రైన్స్ లో గుర్రపు డెక్క ప్రధాన సమస్యగా ఉండటంతో పాటు దీన్ని నిర్మూలించడానికి ప్రతి సంవత్సరం కొట్లాది రూపాయలను ఖర్చు చేయాలిసి వస్తుందన్నారు. గుర్రపుడెక్క ఫైబర్ ను వినియోగించి ఏ విధమైన ఉత్పత్తులను తయారు చేయవచ్చో ఆలోచన చేయాలన్నారు. అలాగే జిల్లాలో డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రతరంగా ఉందని చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్చి జపాన్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలకు అనుగుణంగా ఎగుమతులకు ప్రోత్సాహం అందించాలన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన యానాది, ఎరుకల కుటుంబాలలోని మహిళలకు మెరుగైన జీవన ఉపాధి కల్పించేందుకు అనుగుణంగా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. జిల్లాలో ఎఫ్.పి.ఓ.డబ్ల్యూ ల అభివృద్ధికి సాంకేతిక సహాయాన్ని అందించాలని కోరారు.ఈ సందరరేగా గ్రామీణ ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రాం డైరెక్టర్ అరిందం దాస్ గుప్తా మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ, కృష?, విశాఖపట్నం జిల్లాలలో సి ఎస్ ఆర్ ఫండ్స్ తో గ్రో ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. మూడు నెలల కాలవ్యవధిలో 5 వేల మంది మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, మరో 10 లక్షల మంది చిన్న, సన్న కారు రైతులకు సహాయం చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గోద్రెజ్ ఫండ్స్ కింద రెండు ప్రోగ్రాంలను రూపొందించడం జరిగిందని గోద్రో ఆగ్రో వెట్ కార్యక్రమం కింద 10 మండలాల్లోని 100 మంది మహిళ ఔత్సాహిక వేత్తలకు జీవనోపాధిపై శిక్షణ అందించి, తద్వారా 5 వేల మంది చిన్న కారు రైతులకు సహాయం చేసేలా రూపొందించడం జరిగిందన్నారు.

తొలుత పశ్చిమగోదావరిలోని యానాది, ఎరుకల జీవనోపాధి మెరుగుదల కోసం ముసాయిదా



ప్రతిపాదనను గ్రామీణ బృందం తయారు చేసి జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గోద్రెజ్ ప్రాజెక్టును సి ఎస్ ఆర్ నిధులతో 100 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని గోద్రెజ్ - అగ్రోవెట్ గ్రామీణ్‌ను కోరడం జరిగిందన్నారు. గోద్రెజ్ ప్రాజెక్ట్ కోసం 10 మండలాలు ఎంపిక చేయబడ్డాయని, మూడు నెలల పైలట్ ప్రాజెక్టుగా జనవరి 15 నుండి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రో (%+=ాఔ%) ప్రాజెక్ట్ గ్రామీణ యొక్క కొనసాగుతున్న ప్రాజెక్ట్ మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో 185 మంది అగ్రి పారిశ్రామికవేత్తలు ఎంపిక చేయబడి శిక్షణ పొందారని వివరించారు. అతి త్వరలో వారు తమ ఆసక్తి గల వ్యాపార ప్రాంతాలలో వ్యాపార లావాదేవీలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 300 మందిలో 32 మంది తమ గ్రామాల్లోని ఇన్‌పుట్ షాపులను (ఎరువులు,విత్తన దుకాణాలు) ఎంచుకున్నారని, వారిలో ఇంకా కొంత మందికి ఇన్‌పుట్ షాపులకు ఎగ్ డిపార్ట్‌మెంట్ నుండి లైసెన్సులు రాలేదని తెలిపారు. ఈఏఈలు అందరూ వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు మాత్రమే చేయాలని సూచించారు. మహిళల జీవనోపాధి, సాధికారతపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు గ్రామీణ్ బృందం సభ్యులు జిల్లా కలెక్టర్ ను అభినందించారు. ఈసమావేశంలో గ్రామీణ్ ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రాం డైరెక్టర్ అరిందం దాస్ గుప్తా, రీజినల్ డైరెక్టర్ సక్యూబ్ ఖాన్, నాలెడ్జ్ ఆఫీసర్ ఎస్.డేవిడ్ బ్రైనర్డ్, ఎస్.పి.ఎం ఎం.ఆనంద్ నాయక్, ఎస్.డి ఆసియా, డి ఆర్ డి కుసుమ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు పంట రుణాలు అందిస్తామన్న ఏవోకిరణ్ కుమార్



**బేతంచెర్ల జనవరి 7 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్.కొత్తపల్లె గ్రామంలో ,చిన్న మల్కాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు దారు పత్రాలు తీసుకున్న కౌలు రైతులకు పంట రుణాలు అందిస్తాం అని తెలియజేశారు , పంట రుణాలు కావాల్సిన రైతులు తమను సంప్రదించాలని సూచించారు.అంతేగాక బ్యాంక్ లో సేవల గురించి వివరించడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ మంగళవారం నాడు తెలియ జేశారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ తోపాటు ఎఈఓ బెన్నీ రాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రఖ్యాతి మరియు రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రత్యేక లీగల్ సెల్ కు న్యాయశాఖ మంత్రి ఫరూక్ హామీ




**నంద్యాల ప్రతినిధి. జనవరి 07 .పల్లె వెలుగు :**జర్నలిస్టులకు ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేసి ఉచిత న్యాయం అందించాలని కోరుతూ న్యాయశాఖ మంత్రి ఫరూక్ ఎన్. ఎం. డి ఫరూక్ కు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు, సహాయ కార్యదర్శి బొడ్డు కృష? భగవాన్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఎడిటర్లు, కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లకు అక్రిడేషన్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని, ఎన్నో ఏళ్లుగా వివిధ మాధ్యమాలలో పనిచేస్తు జర్నలిజం వృత్తిగా పనిచేస్తూ గత ప్రభుత్వంలో అక్రిడిటేషన్ రాని, లేని వారికి కూడా ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే జిల్లాలో జర్నలిస్టులకు విధి నిర్వహణలో ఎదురవుతున్న అనేక ఆటంకాలను, జర్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి వాటి నుండి రక్షణ కొరకు జిల్లా అటాక్ అండ్ అట్రాసిటీ కమిటీ ఏర్పాటు చేయించవలసినదిగా కోరారు. కోరుచున్నాము. గత ప్రభుత్వం ఇలాంటి కమిటీని వేయకుండా నిలిపి వేసినదని, ప్రస్తుతం మంచి ప్రభుత్వంగా పేరొందిన మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున జర్నలిస్టుల సంక్షేమ కోసం వారి రక్షణ కోసం తమరు చొరవ తీసుకోవాల్సిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి జిల్లాలో దగాపడ్డ లేదా అన్యాయానికి గురైన జర్నలిస్టులకు ప్రత్యేక లీగల్ సెల్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించాలన్నారు. తమరు మా యందు దయవుంచి నంద్యాల జిల్లాలోని. జర్నలిస్టులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా సమస్యలు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు కూడా మేలు జరిగే విధంగా న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రాన్ని చదివిన మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు

# ప్రతి పోలీసు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా ఎస్పీ





## ఇస్తమ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు,

**ఆత్మకూరు జనవరి 7 పల్లె వెలుగు**

ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్న ఇష్టమా కార్యక్రమంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీసు అప్రవత్తంగా ఉండి ప్రతిష్టమైన భద్రతను అందించాలని జిల్లా నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణ అన్నారు,

మంగళవారం పట్టణ శివారులో ఏర్పాటుచేసిన ఇష్టమా ప్రాంతాన్ని సందర్శించి భద్రత ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు, పార్కింగ్ ప్రదేశాలు కంట్రోల్ రూమ్ సభాస్థలి తదితర ప్రాంతాలను పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు, ఈ సందరరేగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఆత్మకూరు పట్టణంలో ఇస్తామ జరగడం సంతోషకరమనిఅన్నారు, మూడు రోజులు జరిగే ఇస్తామ కు అధిక సంఖ్యలో ముస్లింలు సోదరులు ఇతర ప్రాంతాల నుంచి హాజరవుతారని వారిని దృష్టిలో ఉంచుకొని కట్టెదితమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, తగినంత పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామన్నారు, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు పోలీసు అధికారులకు దిశ నిర్దేశం చేసామన్నారు, మూడు రోజులు జరిగే ఇస్తామ కార్యక్రమంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా భద్రత ఏర్పాటు చేశామన్నారు, పోలీసులు ప్రతి చిన్న విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా అధికారులకు సమాచారం ఇస్తూ శాంతిభద్రతలను కాపాడాలన్నారు, ఎస్పీ వెంట ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సీఐలు రాము సురేష్ కుమార్ రెడ్డి ఇస్తమా నిర్వాకులు ఉన్నారు,

## ఏపిజేయు నంద్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- నంద్యాల జిల్లాలో ఏపిజేయు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులు.**

**- ఏపీజేయు నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక.**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 07 పల్లె వెలుగు** ):నంద్యాల పట్టణంలోని స్థానిక ఏపిజేయు యూనియన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం నాడు జిల్లా కన్వీనర్ నందవరం శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పై అంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని ఏపిజేయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి శేఖర్ బాబు,రాష్ట్ర సహాయ కార్యదర్శి

కృష? భగవాన్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యదర్శి సమావేశాన్ని జిల్లా కన్వీనర్ నందవరం శ్రీనివాసులు అధ్యక్షతన నూతన జిల్లా అధ్యక్షులుగా నందవరం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా శీలం అంకిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.నాగేంద్ర, కమ్మరి మల్లికార్జున, జాయింట్ సెక్రెటరీ షేక్. మౌలాలి, కోశాధికారి బాల వీరయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆల్వకొండ ప్రేమ్ కుమార్, సి.శ్రీనివాసులు, పాలకీటి మధుసూదన్, కొరటాల కొరటాల మహేష్, సి.కిరణ్, నాగన్న ఏకగ్రీవ ఎన్నిక చేశారు.అనంతరం ఈసమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను కె. వెంకట వేణు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలతో పాటు ప్రింట్ మీడియాలో చిన్న మధ్య తరగతి మరియు దిన వార మాస పక్ష పత్రికలకు అన్యాయం




జరగకుండా అన్ని జిల్లాలలో స్థానిక జిల్లా నాయకత్వంతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా సమస్యలను పరిష్కరించడానికి ముందుంటుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా పనిచేస్తున్న వివిధ స్థాయిలో జర్నలిస్టుల కోసం నిరంతరం రాష్ట్ర కార్యవర్గం శ్రమిస్తుందన్నారు.

రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు కృష? భగవాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తక్కువ కాలంలో జర్నలిస్టుల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే విధంగా ముందడుగు వేస్తుందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఎపిజెయు ప్రత్యేకతని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపీజేయు జిల్లా యూనియన్ సభ్యులు హాజరయ్యారు

## నంద్యాల రూరల్ తహసీల్దార్ గా బాధ్యతలను స్వీకరించిన సత్య శ్రీనివాసులు

## తాసిల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీజేయు జిల్లా నాయకులు.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 07 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పరిధిలోని నంద్యాల మండల రూరల్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం నంద్యాల రూరల్ తహసిల్దార్ గా పి సత్య శ్రీనివాసులు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందరరేగా తాసిల్దార్ శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ, నంద్యాల రూరల్ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్ ఘనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ శుభ పరిణామం లో నేను నంద్యాల రూరల్ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించడం నాకు పూర్వజన్మ సుకృతమని అన్నారు. నేను నంద్యాల జిల్లాకు సుపరిచితుడేని, దొర్నిపాడు కోవెలకుంట్ల ఆళ్లగడ్డ మహానంది మండలాల్లో పనిచేసిన అనుభవం ఉందని నంద్యాల మండలంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని నంద్యాల రూరల్ పరిధిలోని ప్రజలందరికీ జిల్లా అధికారుల సహకారంతో తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు.అనంతరం ఏపీజేయు జిల్లా నాయకులు నందవరం శ్రీనివాసులు షేక్ మౌలాలి కిరణ్ కుమార్ లు తాసిల్దార్ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. నంద్యాల రూరల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు మీ వంతుగా సహకరణ అందించాలని కోరారు.

# శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి



**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే పారుమంచాలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**జూపాడుబంగ్లా డిసెంబర్ 7 పల్లె వెలుగు** మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో
శ్రీమద్రామాయణం భారతీయుల జీవనాడి అని, మానవీయ విలువలకు పట్టం కట్టిన శ్రీమద్రామాయణం యావత్ స ృష్టి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం తితిదే



ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన శ్రీమద్రామాయణం - మానవీయవిలువలు అనే అంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు పాల రాముడు, పి. శివారెడ్డి, పి.లోకేశ్వర రెడ్డి, కె.జనార్ధన రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, పాపయ్యాచారి, సి.చెన్నప్ప ఎస్.వెంకటస్వామి, వి.హరి, నాయుడు, సి.వెంకట రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**మైదుకూరు నంది పత్రిక జనవరి 07**



కడప జిల్లా మైదుకూరు కు చెందిన" మిత్ర కమిటీ" వారి సహాయ సహకారాలతో ఖాజీపేట మండలం సుంకేసల గ్రామము కస్తూర్బా గాంధీ ఉన్నత బాలికల పాఠశాల నందు 10వ తరగతి చదువుతన్న విద్యార్థినిలకు 35 మందికి మైదుకూరుకు చెందిన నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేస్తం సేవా సంస్థ సభ్యులు, కోగటం కొండారెడ్డి, వన్నెంపల్లె ఉపేంద్ర కుమార్ ,ముడమాల చెన్నకేశవరెడ్డి ,మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష? వర్ధన్ ,శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చారిట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మాలకొండయ్య ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సమాజ సేవలో మీ
నేస్తం సేవా సంస్థ

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజక వర్గం పరిధిలోని బాధితులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైనా 2,06000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం తమ కార్యాలయం లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బాధితులకు పంపిణి చేశారు. దొర్నిపాడు మండలం, చాకరాజు వేముల గ్రామానికి చెందిన గురు ప్రసాద్ 1,81,000 రూపాయలు అలాగే డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామానికి చెందిన గురు ప్రసాద్ 25000 వేల రూపాయలు బాధితులకు విడి విడిగా అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న కుటుంబాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు క ృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసిన పట్టణ సిఐ చిరంజీవి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 7 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను పట్టణ సీఐ చిరంజీవి మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందరరేగా పుష్పగుచ్ఛం అందజేసే నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. పట్టణ పరిధిలో శాంతిభద్రతలు ట్రాఫిక్ తదితర సమస్యలను సిఐని అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు

## తమ్మరాజు పల్లి అంగన్వాడి టీచర్ పై దాడి చేసిన సీమకు శివకుమార్ను కఠినంగా శిక్షించాలి

**- సీఐటీయూ**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 07 . పల్లె వెలుగు** తమ్మరాజు పల్లె అంగన్వాడి టీచర్ జయలక్ష్మి పై దాడి చేసిన శివకుమార్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల వెంకట్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నిర్మలమ్మ, బి. సునీత లు డిమాండ్ చేశారు .మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తమ రాజు పల్లె లోని అంగన్వాడి సెంటర్లో జయలక్ష్మి అనే అంగన్వాడి టీచర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో జయ కుమార్ అనే వ్యక్తి ఫుల్లుగా తాగి వచ్చి పాత కక్షలతో లంజముండ నువ్వు డ్యూటీ మానుకో లేకపోతే నేను చంపేస్తా పిల్లలకు గుడ్లు పంచకుండా నువ్వు ఏమి చేస్తున్నావు అని బెదిరించి ఇష్టం వచ్చినట్టు కింద పడేసి తన్ని కాలుతో, రాడ్ తో కన్ను పైన కొట్టడం వల్ల కన్ను చూపు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.జయలక్ష్మి విధులకు ఆటంకం కలిగిస్తూ అనేక సందరాల్లో ఇబ్బందులకు గురి చేస్తూ జయలక్ష్మిని అంగన్వాడి విధులకు ఆటంకం కలిగిస్తూ నువ్వు ఉద్యోగం చేస్తే చంపుతాము అని బెదిరిస్తూ ఆమెను చంపడానికి ప్రయత్నించిన శివ కుమార్ ను కటినంగా శిక్షించాలని కోరారు. లేకపోతే ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## ఈ నెల 9న కచ్చపి ఆడిటోరియంలో స్వయం ఉపాధి మేళా కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు** జనవరి 9వ తేదిన కచ్చపి ఆడిటోరియంలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం ఉపాధి మేళా నిర్వహించనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ మెప్మా పరిధిలో స్వయం ఉపాధిలో భాగంగా ఆన్లైన్ బుకింగ్ ద్వారా సేవలు అందించుటకు స్వయం ఉపాధి చేయుచున్న, శిక్షణ పొందిన వారిచే స్వయం ఉపాధి మేళా నిర్వహిస్తున్నాన్నామని న్నారు. ఇందులో హెూం-అప్లయెన్సెస్ అయిన ఏసి, రిఫ్రిజిరేటర్/వాషింగ్ మిషన్ %ఁ% వాటర్ ప్యూరిఫైయర్, గీజర్ రిపేర్ చేయడం, వ ృత్తి సంబంధిత సేవలు వడ్రంగి, ప్లంబింగ్, విద్యుత్, బ్యూటీషియన్స్ సేవలు పురుషులకు, స్త్రీలకు ఉన్నాయని అన్నారు. శిక్షణ పొందిన వారిని హెూం ట్రయాంగిల్ యప్ ద్వారా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వారి సేవలు వినియోగం కొరకు 09.01.2025వ తేదీన ఉదయం 9 గంటలకు కఛపీ ఆడిటోరియం, తుడా ఆఫీస్ పక్కన ఈ మేళా నిర్వహిస్తున్నమని అన్నారు. పైన తెలిపిన సర్వీసులు ద్వారా శిక్షణ పొందిన వారు ఈ మేళాను సద్వినియోగ పరచుకోవాలని కమిషనర్ తెలిపారు.

## జీవితాన్ని ఆనందమయం చేసుకుంటూ లక్ష్యాన్ని సాధించాలి

**- డాక్టర్ చిత్తలూరు మధుసూదన్ రావు**



**నంద్యాల రూరల్ . జనవరి 07 పల్లె వెలుగు** :గ్రామీణ ప్రాంతాల నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ స్థాయిలో ఏ విధంగా లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి దానికి ఏ విధంగా సాధించాలో వివరించడం జరిగింది. రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ భవిష్యత్ దర్శనం ద్వారా జీవితాన్ని ఆనందమయం చేసుకుంటూ ఏ విధంగా లక్ష్యాన్ని సాధించాలో పవర్ పాయింట్ ద్వారా వివరించడం జరిగింది. డాక్టర్ చిత్తలూరు మధుసూదన్ రావు ఐఎంఈ నంద్యాల ప్రెసిడెంట్ ఈ సూర్తిదాయక ప్రసంగాన్ని 200 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు దీబగుంట్ల ప్రభుత్వ కళాశాలకు వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ బాలచంద్రుడు , కళాశాల శ్రేయోభిలాషి శంభు ప్రసాద్ ఇతర కాలేజీ అధ్యాపక బ ృందం కూడా ఇందులో పాల్గొనడం జరిగింది. మంగళవారం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది.



# నంద్యాల జిల్లా స్థాయి పోటీల విజేతలకు జ్ఞాపికల బహుకరణ





**నంద్యాల ప్రతినిధి. జనవరి 07 . ( పల్లె వెలుగు** నంద్యాల రామ క ృష? డిగ్రీ కళాశాల, నంద్యాల లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన సర్వీసుల శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల బ్రాంచ్ సహకారంతో నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగినది .ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ జి. రామ క ృషా? రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవించినది కేవలం 39 సంవత్సరాలు మాత్రమే అయినా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు తెచుకొన్నారని, భారత దేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పారని, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని, వారి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.తదుపరి జిల్లా ఉపాధి కల్పనాధికారి సోమ శివా రెడ్డి ,శాంతినికేతన్ స్కూల్ కరెస్పాండంట్ నిమ్మకాయల సుధాకర్ , కళా శాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మరియు నంద్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్ల దస్తగిరి మొదలగు వారు మాట్లాడుతూ వివేకానంద రామక ృష? మఠాన్ని స్థాపించి ప్రజలను ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు క ృషి చేసారని . ముఖ్యం గా యువత ఎలా ఉండాలో, ఎలా వ ృద్ధి లోకి రావాలో చేసిన సూచనలు, సూక్తులను యువత ఆచరణ లో పెట్టి విజయం సాధించాలని కొరారు. స్వామి వివేకానంద సేవల కు గుర్తుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకొంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్థాయని , అందులో భాగంగానే నంద్యాల జిల్లాలో ఆదివారం 15 నుంచి 29 సంవత్సరాల యువతకు ఆదివారం వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడమైనదని తెలిపారు. తదుపరి వ్యాసరచన, వక ృత్వం, డ్రాయింగ్, క్విజ్ పోటీలలో మొదటి మూడు స్థానాలలో నిలిచినా విజేతలకు మెమెంటో మరియు ప్రశంసా పత్రాలు బహుకరించడమైనది. ఈ కార్యక్రమంలో సెట్కూరు కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీ శ్యాం బాబు , కళాశాల లెక్టరర్ లలితా సరస్వతి మరియు ఇతర అధ్యాపకులు, వివేకానంద సొసైటీ సభ్యులు దమాం శంకర్, నాగేంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.



# మూగజీవాల పట్ల కరుణ, జాలి ఉండాలి

**శారీరకముగా హింసించ కూడదు**

**సంక్రాంతి పండుగ నెపంతో కోడిపందాలను వేసి హింసించరాదు..**

**అలా చేస్తే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు

పశువుల సంరక్షణకు అందరూ సమిష్టిగా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా జంతు సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జంతువులు పట్ల దయ, కారుణ్యం కలిగి ఉండాలన్నారు. పశువులను శారీరకంగా హింసించడం చట్టరీత్యా నేరమని మూగజీవాలను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జంతు సంరక్షణ సామాజిక బాధ్యత అన్నారు. భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులు ఉన్నాయని అన్నారు. జంతువులను శారీరకంగా హింసించడం, వాహనములలో కిక్కిరిసిన రవాణా చేయడం వంటివి నేరమన్నారు. అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జంతు సంపదను పరిరక్షించడం, వాటిని వ ృద్ధి చేయడంతో మన అందరి బాధ్యత అన్నారు . సంక్రాంతి పండుగ పేరు చెప్పుకుని కోడి పందాలు నిర్వహించటం చట్టరీత్యా నేరమన్నారు. కోడిపందాలు నివారించేందుకు జిల్లాలో గ్రామాలు, మండలాలు, డివిజన్ స్థాయిలో, సంయుక్త తనిఖీ బ ృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బ ృందాలు స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పందాలు, బరులు నిర్వహించిన పాల్గొన్న చట్టరీత్యా నేరమని అన్నారు. ఎక్కడ పందాలు, బరులు ఏర్పాట్లు కాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడికక్కడ నిఘాలు ఏర్పాటు చేసి తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు.




కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు మాట్లాడుతూ కోడి పందాలు, బరులు నిర్వహించకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బైండోవర్స్ కూడా చేయడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలుకు సూచించడం జరిగిందని, దీనిపై మైక్ ప్రచారం కూడా రేపటి నుండి చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు అవగాహనతో మెలగాలని, కోడి పందాలను నియంత్రించాలని ఈ సందర్భేగా కోరారు.

చివరిగా కోడిపందాల నిషేధంపై గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె. మురళీక ృష?, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, జిల్లా జంతు సంక్షేమ సంఘం అధికార, అనధికార సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## షేత్ర పరిపాలకుడు బయలు వీరభద్రస్వామికి ప్రత్యేక అభిషేకం



శ్రీశైలం జనవరి 7 పల్లె వెలుగు

లోకకల్యాణం కోసం దేవస్థానం (07.01.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆఛ్ఛాదేన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట ముకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపులో కుడివైపున దక్షుడు, ఎడమవైపున భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామ ృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# వైసిపి నేతల అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకునేది ప్రసక్తే లేదు మంత్రి సంధ్యారాణి





సాలూరు చీఫ్ బ్యూరో జనవరి 7పల్లె వెలుగు

గ్రామసభల్లో జరిగే పల్లె పండుగ కార్యక్రమాలు జరిగిన 100 రోజుల్లో 100 సీసీ రోడ్లు బ ృహత్కర ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం

సాలూరు నియోజకవర్గంలో 100 రోజుల్లో 100 సీసీ రోడ్లు ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంచాడవలస పంచాయితీలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం - కూటమి ప్రభుత్వం - చంద్రన్న ప్రభుత్వం నాయకత్వంలోనే సాధ్యం అని ఆనందంతో స్వాగతం పలికిన పల్లె ప్రజలు

ఎక్కడైనా రోడ్లపై గుంతలు చూశాం కానీ గత ప్రభుత్వంలో గుంతల్లో రోడ్లు ఉండేవి: మంత్రి సంధ్యారాణి అన్నారు

సాలూరు నియోజకవర్గంలో 100 సీసీ రోడ్లలో 5 కోట్ల వ్యయంతో మక్కువ మండలంలో 35, సాలూరు మండలంలో 22, పాచిపెంట మండలంలో 27, మెంటాడ మండలంలో 20 నాణ్యమైన సీసీ రోడ్లు పూర్తిచేసుకున్నాం: మంత్రి సంధ్యారాణి

పాచిపెంట మండలం బిటి రోడ్లు నిమిత్తం 3 కోట్లు మంజూరు చేయించడం జరిగింది:మంత్రి సంధ్యారాణి

అభివ ృద్ధిని చూసి ఓర్వలేక కొందరు వైసిపి నేతలు అభివ ృద్ధికి అడ్డుపడితే ఊరుకొనే ప్రసక్తి లేదని మంత్రి సంధ్యారాణి తెలిపారు

ఎన్నికలలో విజయం అందించిన నాప్రజలకు నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేసి ప్రజలకు అంకితం చేస్తాను. పాచిపెంట పేరుని పసిడి పంటగా మారుద్దామని మంత్రి సూచించారు

లిఅడిగిన వెంటనే సాలూరు నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమంత్రి సంధ్యారాణి క ృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు






## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని



మహానంది జనవరి 7పల్లె వెలుగు గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గాజులపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు.రోగులకు అందిస్తున్న సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వార్డులను పరిశీలించి,రోగులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.అనంతరం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న నిరుపేద బాలింతకు సహాయార్థం రూ.2000 సొంతంగా వైద్య ఖర్చులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,టిడిపి నాయకులు కందుల భూపాల్ రెడ్డి,డాక్టర్లు భగవాన్ దాస్, వెంకట్ రెడ్డి,వైద్య అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు క్రిస్మస్ గిఫ్ట్ అందజేసిన కల్వరి టెంపుల్ ప్రతినిధులు

నంద్యాల బ్యూరో:- జనవరి 08 పల్లె వెలుగు కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్ కుమార్ పంపించినటువంటి క్రిస్మస్ గిఫ్ట్ ను ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి కల్వరి టెంపుల్ ప్రతినిధులు పాస్టర్ అశోక్ , 33వ వార్డు ఇంచార్జ్ జోసఫ్ , 28 వార్డు ఇన్చార్జి క ృపాకర్ , జార్జ్ , శరత్ ల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.



## రొయ్యల సాగులో నిషేధిత యాంటీబయాటిక్స్ వినియోగం వాడకం ప్రమాదకరం జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి 7:పల్లె వెలుగు ఆక్వా సాగులో యాంటీబయటిక్ నియంత్రించేందుకు ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశము మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అధ్యక్షతన జరిగింది. రొయ్యల సాగులో నిషేధిత యాంటీబయటిక్స్ వినియోగం వాడటం వల్ల సదరు అవశేషాలు

రొయ్యలలో పేరుకొని అమెరికా, యూరోపియన్ దేశాలు, జపాన్ తదితర దేశాల్లో మన ఎగుమతి

కాబడుతున్న మన దేశపు రొయ్యల కన్సైనమెంట్స్ నిరాకరించబడుతున్నాయని , ఈ ద ృష్ట్యా ప్రభుత్వ జి.వో.యం యస్ నెం.2 ప్రకారం జిల్లా స్థాయి కమిటీ సమావేశమై జిల్లాలోని మత్స్య శాఖ అసిస్టెంట్

డైరెక్టర్లు/ మత్స్యశాఖ అభివ ృద్ధి అధికారులు నేత ృత్వంలో రెవెన్యూ, పోలీసు, పి ఈ డి ఏ డ్రగ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ ఇన్స్పెక్టర్, శాఖల సమన్వయంతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీలు తరచుగా అక్వా షాపులు, పీడీ మిల్స్, ఆక్వా

చెరువులు మొదలైన వాటిపై తనిఖీ నిర్వహించి తగు చర్యలు తీసుకొవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పీ.ధాత్రి రెడ్డి అదేశించారు.

దీనితో పాటుగా ఆక్వా రైతులు రొయ్యలు కొనుగోలుదారులు మొదలగు వారికి అవగాహన

కల్పించాలని, ట్రినిటిలిటి నిమిత్తము అన్నీ ఆక్వా చెరువులు మరియు ఆక్వా బిజినెస్ ఆపరేషన్ ఏపీఎస్ డిఏ చట్ట పరిధిలో లైసెన్స్ జారీకి చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డిప్యూటీ డైరెక్టర్ ఎంపీ ఈ డి ఏ భీమవరం,టి.జి. మనోజ్

కుమార్,అడిషనల్ డ్రగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్, డి.బి.ఎం.కె చక్రవర్తి ఫుడ్స్ సెఫ్టీ ఆఫీసర్ కె.రామరాజు, కె.ఎస్.వి. నాగలింగ చార్యులు జిల్లా మత్స్య శాఖ అధికారి

కె.ఎస్.వి. నాగలింగ చార్యులు,అసిస్టెంట్ డైరెక్టర్లు

**బి. నర్సయ్య ,బి. రాజ్ కుమార్** ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్. ఎం. భవిత, టెక్నికల్ అసిస్టెంట్ ఎంపీ ఈ డి ఏ దుర్గారావు, ఆక్వారైతులు పి.బోసు రాజు ,రామభద్రిరాజు పాల్గొన్నారు.



## మహానంది దేవస్థానం మాన్యం భూముల పరిశీలన

మహానంది జనవరి 7 పల్లె వెలుగు - నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో ఉన్న మహానందీశ్వర స్వామివారి మాన్యం భూములను మహానంది దేవస్థానం ఈఓ ఎన్.శ్రీనివాస రెడ్డి పరిశీలించారు.మంగళవారం ఏఈఓమధు, సుబ్బారెడ్డి,మనోజ్ లతో పరిశీలించారు.కొందరు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని త్వరలోనే వాటిని స్వాధీనం చేసుకుంటామని ఈవో తెలిపారు.



# ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## నందికొట్కూరులో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ శ్రీకాకుళం జిల్లాలో-ఫిబ్రవరి- 6,7,8,9 తేదీల్లో

నందికొట్కూరు ప్రతినిధి :-జనవరి 8 పల్లె వెలుగు నందికొట్కూరు సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాయి

**ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు ఉద్యోగాలు ఇవ్వకపోతే 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి–**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగర శ్రీనివాసులు**

నందికొట్కూరు మహాసభల లోగో విడుదల చేసిన ఏఐవైఎఫ్ నేతలు..

అత్యంత వెనక ఉన్న ప్రాంతం రాయలసీమ కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఉద్యోగాలు ఇవన్నీ పక్షంలో నిరుద్యోగ భృతి అయిదు వేలు ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు నందికొట్కూరు సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల లోగోను ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగ రాముడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి మహానంది, నాలుగో కార్యదర్శి దినేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు విష?లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కార్యదర్శి నగరాముడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ,చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసిన అది ఆచరణలో సాధ్యం కావడం లేదని, నిధులు కేటాయింపులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా కడప ఉక్కు ఫ్యాక్టరీ ఒక ఆశగా మిగిలిపోతున్న నేపథ్యం ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా కలిసి వచ్చే అన్ని విద్యార్థిను సంఘాలు కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తావని సందరరేగా తెలిపారు. 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేడు ప్రైవేటుకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, లాభాలు ఉన్నటువంటి ఉక్కు ఫ్యాక్టరీని ఎలా ప్రైవేట్ పరం చేస్తారని ప్రశ్నించారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త సంస్థల ఏర్పాటు చేయకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తూ కార్పొరేట్ విధానాల అవలంబించడం సిగ్గుచేటని, మోడీ విధానం వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని విమర్శించారు. రైల్వే ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ విమానాశ్రయాలు వివిధ ప్రభుత్వ రంగ సమస్యలు మూసివేసి ప్రైవేటు కన్నా చేస్తూ నిరుద్యోగం పెంచడంలో మోడీ ప్రభుత్వం ప్రథమ స్థానం సాధిస్తుందని అన్నారు. దేశాంతంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం కృషి చేయాలని తెలిపారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ప్రకటనలకే పరిమితమైందని, లక్షలాది ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై స్పందించకపోవడం బాధాకరమని, రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నేపథ్యంలో అమరావతిని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి కేంద్రీకరణ కాకుండా చేయాలని ఒకే ప్రాంతం అభివృద్ధి అయితే వెనుకబడిన ప్రాంతాలు తీవ్ర నష్టం జరిగే అవకాశాలు నాయన తెలిపారు.ప్రభుత్వ రంగం రోజురోజుకీ తగ్గిపోతూ ప్రైవేట్ రంగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించి బడుగు బలహీన నిరుద్యోగులకు అందరు కూడా అవకాశం కల్పించాలని,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తామని తెలిపారు.





**శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ 22 రాష్ట్ర మహాసభలు**

అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభ ఫిబ్రవరి 6 నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళం నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభల లోగో శ్రీకాకుళం రైతాంగ సాయిధ పోరాటం, సముద్రం లైట్ హౌస్, స్వాతంత్ర సమరయోధుడు యువ కిశోరం భగత్ సింగ్ ఫోటోతో ముద్రించినటువంటి లోగోనో విడుదల వేశారు.ఈ మహాసభల్లో ఫిబ్రవరి 6న వేలాది మంది యువజన ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తామని , 7 8 9 తేదీల్లో 26 జిల్లాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. 22వ రాష్ట్ర మహాసభల్లో సమగ్ర యువజన విధానం,నూతన పరిశ్రమల స్థాపన కోసం,వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల అభివృద్ధి కోసం, త్రాగునీరు సాగునీరు ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా వివిధ అంశాలపై చర్చించి రాష్ట్రంలో ఉద్యమాలు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు.

## న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 7,పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణం లోని కోర్టు సముదాయ భవనం వద్ద మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు కిమ్స్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ తమ సిబ్బందితో కోర్టు సిబ్బందికి, న్యాయవాదిలకు ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సీనియర్ సివిల్ జడ్జి శైలజ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరన్ని ప్రారంభించారు. వైద్య సిబ్బంది న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి ఉచితంగా బిపి, షుగర్, ఈసిజీ, అవసరమైన వారికి 2డి, ఎకో పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ జడ్జిలు కాశీబట్ల శివ ప్రసాద్, బి. శివ నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సూర్యనారాయణ రెడ్డి, శివ రామిరెడ్డి, నీలకంఠ కంఠం, శ్రీనాదరెడ్డి, హెచ్ ఎం ప్రభాకర్, పి ఎస్ మహబూబ్ బాషా, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

మహానంది,జనవరి 7 పల్లె వెలుగు మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన డమాల పాములేటి(72)చికిత్స పొందుతూ కొలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గత రెండు రోజుల క్రితం సొంత పని నిమిత్తం నంద్యాలకు వెళ్లి మోటార్ సైకిల్ పై తిరిగి వస్తుండగా బుక్కాపురం గ్రామం వద్ద ట్రాక్టర్ డీ కొనింది.ఈ ప్రమాదంలో గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం నంద్యాలకు తరలించారు. వైద్యుల సూచన మేరకు కర్నూలుకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ కొలుకోలేక మృతి చెందినట్లు తెలిసింది.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటన.

ఏలూరు చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ బుధవారం ఉదయం

**11:0 గంటలకు** జీలుగుమిల్లి మండలం, బారింకలపాడు గ్రామంలో జరుగు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 02:00

ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే స్టాండింగ్ కమిటీ మీటింగ్ లో పాల్గొంటారు.

**సాయంత్రం 06: 00** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభిస్తున్న నేషనల్ హైవే (365-%దీదీ%) జీలుగుమిల్లి - పట్టిసీమ వరకు రోడ్డు ప్రారంభోత్సవ కార్యాక్రమంలో వీడియో కానెరేన్స్ ద్వారా పాల్గొంటారు.

## హెచ్ఎంపివి వైరస్ పై అవగాహన ర్యాలీ







ఏలూరు చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో హెచ్.ఎం.పి.వి వైరస్ పై అవగాహన ర్యాలీని రెడ్ క్రాస్ వాలంటీర్లు స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి ఫైర్ స్టేషన్ మీదగా నిర్వహించారు.

**ఆర్ఎన్ఆ** ఈ సందరరేగా జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బీవీ కృషా?రెడ్డి మాట్లాడుతూ హెచ్ఎం పివి వైరస్ పై ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ వైరస్ పై అవగాహన కలిగి ఉండి, మాస్కులు ధరించడం, సామాజిక దూరాన్ని పాటించడం, చేతులు శుభ్రపరచుకోవడం, జన సందోహాలకు దూరంగా ఉండటం వంటివి చేస్తే సరిపోతుందని అన్నారు. ప్రస్తుత శీతకాలం దృష్ట్యా వేడి ఆహార పదార్థాలు, పానీయాలు సేవించడం మంచిదని అన్నారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు మరియు ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తలు పాటించాలని కృషా?రెడ్డి అన్నారు. ఈ సందరరేగా రోడ్లపై వెళ్లే పాదచారులకు, వాహనదారులకు, 400 మందికి మాస్కులను పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సభ్యుడు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరూ కలిసి సమిష్టిగా జాగ్రత్తలు పాటిస్తూ హెచ్ఎం పివి వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, టి రామారావు, డిఆర్ సిహెచ్ నారాయణ డాక్టర్ జి స్పందన, పి ఆర్ ఓ కే వి రమణ, రెడ్ క్రాస్ నర్సింగ్ విద్యార్థినీలు, ట్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను కలిసిన ఎక్సైజ్ సి ఐ రవికుమార్



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 7పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మంగళవారం తమ కార్యాలయం లో ఆళ్లగడ్డ ఎక్సైజ్ సి ఐ విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## స్వామీజీ ఆశారాంకు భారీ ఊరట

న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు స్వామీజీ ఆశారాంకు భారీ ఊరట అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాంకు భారీ ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. కాగా, గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో ఓ మహిళపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని తేలడంతో కోర్టు ఆయనకు జీవితఖైదు విధించింది.



## బిజెపి సంస్థగత ఎన్నికల నియామకం గురించి చర్చ కార్యక్రమం



విశాఖపట్నం చీఫ్ బ్యూరో 27పల్లె వెలుగు విశాఖపట్నం జిల్లా విశాఖపట్నంలో జాతీయ సహ సంఘటనా మంత్రిశివప్రకాష్ జీ, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు ఎంపీ పురందరేశ్వరి బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులతో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై,పార్టీ సంస్థాగత ఎన్నికల నియామకం గురించి, భవిష్యత్ లో పార్టీ ప్రణాళిక గురించి చర్చ సమావేశంలో నిర్వహించారు పార్టీ సంస్థాగత ఎన్నికల గురించి తదితర అంశాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృషా?రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ముత్తుకూరులో అన్న క్యాంటీన్ రూ.65 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



నెల్లూరు చీఫ్ బ్యూరో జనవరి 7 పల్లె వెలుగు ముత్తుకూరులోని బస్టాండ్ సెంటరులో క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శిథిలావస్థలో ఉన్న ఆర్ అండ్ బీ అతిథి గృహానికి అదానీ కృష?పట్నం పోర్టు సీఎస్ఆర్ నిధులతో పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని ప్రకటించిన సోమిరెడ్డి తహసీల్దార్ కార్యాలయం వెనుక ప్రాంతంలో కృష?పట్నం శ్రీ సిద్ధేశ్వర, శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానాల నిధులతో కళ్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు

# రోహిత్ ముందు 2 గోల్స్.. ఇవి సాధించే వరకు నో రిటైర్మెంట్..




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. టీ20 వరల్డ్ కప్-2024తో పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన ఈ చాంపియన్ ప్లేయర్ వన్డేలు, టెస్టుల్లో మాత్రం కొనసాగుతున్నాడు. అయితే త్వరలో ఈ రెండు ఫార్మాట్లకూ అతడు గుడ్‌బై చెప్పడం ఖాయమని వినిపిస్తోంది. టెస్టుల్లో దారుణమైన వైఫల్యం, జట్టు వరుస ఓటముల కారణంగా ఇటీవల సిడ్నీ టెస్ట్‌లో అతడు ఆడలేదు. ఆ ఫార్మాట్‌లో కొనసాగుతానని హిట్‌మ్యాన్ చెబుతున్నా నమ్మశక్యంగా అనిపించడం లేదు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేల నుంచీ అతడు తప్పుకుంటాడనే పుకార్లు వస్తున్నాయి. అయితే అతడి ముందు 2 గోల్స్ ఉన్నాయని.. అవి సాధించే వరకు రిటైర్ అవ్వడని కూడా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో అసలు హిట్‌మ్యాన్ లక్ష్యాలు ఏంటి? రిటైర్ అయ్యేలోపు వాటిని చేరుకోవడం సాధ్యమేనా? అనేది ఇప్పుడు చూద్దాం..

**అందుకే రిటైర్ అవ్వలేదు!**

రోహిత్ ముందు 2 భారీ లక్ష్యాలు ఉన్నాయని అతడి చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ తెలిపాడు. ఆ టార్గెట్స్ రీచ్ అయ్యే వరకు హిట్‌మ్యాన్ రిటైర్ అవ్వడని అన్నాడు. అందులో ఒకటి వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ నెగ్గడమని.. రెండోటి వన్డే ప్రపంచ కప్ అని రివీల్ చేశాడు. ఈ రెండు మేజర్ టైటిల్స్ నెగ్గాలనేది అతడి టార్గెట్ అన్నాడు దినేష్ లాడ్. రోహిత్ రిటైర్ అవ్వాలని అనుకుంటే టీ20 వరల్డ్ కప్ ముగియగానే అయ్యేవాడని.. ఈ రెండు ట్రోఫీలు గెలవాలని ఫిక్స్ అయ్యాడు కాబట్టే కేవలం పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పాడని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా టూర్‌లో రోహిత్ వైఫల్యం బాధేసిందన్న కోచ్.. అతడు మళ్లీ పుంజుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.

**అప్పటిదాకా ఆడతాడా?**

'వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్, వన్డే ప్రపంచ కప్.. ఈ రెండూ రోహిత్ ముందున్న టార్గెట్స్. అవి రీచ్ అయ్యే వరకు విశ్రమించడు. ఆసీస్ సిరీస్‌లో అతడి ఫెయిల్యూర్ గురించి అంతా మాట్లాడుతున్నారు. ఆ టూర్‌లో విఫలమైన సీనియర్లలో రోహిత్ ఒక్కడే ఉన్నాడా? అతడు టెక్నికల్‌గా తోపు ప్లేయర్. డొమెస్టిక్ క్రికెట్‌లో అతడు ఆడాల్సిన అవసరం ఉంది. ఫామ్‌ను మెరుగుపర్చుకోవడానికి అది ఉపయోగపడుతుంది' అని రోహిత్ చిన్ననాటి కోచ్ చెప్పుకొచ్చాడు. ఇక, హిట్‌మ్యాన్ కోచ్ చెప్పింది నిజమవ్వాలంటే అతడు మరో రెండున్నరేళ్లు టెస్టులు, వన్డేల్లో కొనసాగాలి. డబ్ల్యూటీసీ నెక్స్ట్ సైకిల్ ఫైనల్, వన్డే ప్రపంచ కప్.. రెండూ 2027లోనే జరుగుతాయి. మరి.. అప్పటివరకు రోహిత్ ఈ రెండు ఫార్మాట్లలో కంటిన్యూ అవుతాడేమో చూడాలి

# సెలెక్షన్‌లో ప్రాంతీయ భేదాలు.. ఇదెక్కడి న్యాయం..



భారత క్రికెట్‌లో ఉత్తరాది బోర్డుల హవా నడుస్తుండటం తెలిసిందే. ఎక్కువగా మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్‌కు చెందిన ఆటగాళ్లను టీమిండియాలోకి తీసుకుంటారనే అపప్రద ఎప్పటినుంచో ఉంది. ముఖ్యంగా ముంబై లాబీ బాగా పని చేస్తుందనే కామెంట్స్ వస్తుంటాయి. ఆ జోన్‌కు చెందిన ప్లేయర్లు ఫెయిలైనా టీమ్‌లో నుంచి తీసేయరని అంటుంటారు. కరా?టక, తమిళనాడు, తెలంగాణ, ఏపీ లాంటి సౌత్ స్టేట్స్ నుంచి చెప్పుకోదగ్గ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా.. నార్త్ హవాలో ఇక్కడి వారికి అన్యాయం జరుగుతోందని విమర్శలు వస్తుంటాయి. తాజాగా మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ దీనిపై రియాక్ట్ అయ్యాడు. టీమిండియా సెలెక్షన్‌లో ప్రాంతీయ భేదాలు ఉన్నాయని స్పష్టం చేశాడు. యంగ్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్ ఎంపికపై అతడు ఫైర్ అయ్యాడు.

**అప్పుడే తీసేసేవారు!**

'ఒకవేళ శుబ్‌మన్ గిల్ తమిళనాడు ఆటగాడైతే అతడ్ని ఎప్పుడో జట్టులో నుంచి తీసేసేవారు. అతడి గేమ్ బాగోలేదు. టీమిండియాకు ఆడుతున్నాడంటే ఎన్నో అంచనాలు ఉంటాయి. కానీ వాటిని అతడు అందుకోవడం లేదు. ఒక బ్యాటర్ పరుగులు చేయొచ్చు లేదా చేయకపోవచ్చు. కానీ పరుగులు చేయాలనే దాహం, కసి, తపన ఉండాలి. బౌలర్లను అలసిపోయేలా చేయాలి. వాళ్లను విసిగించాలి. బాల్ పాతబడే దాకా క్రీజులో పాతుకుపోవాలి. పరుగులు రాకపోయినా ఒక ఎండ్‌ను కాపాడుతూ సహచరులకు అండగా ఉండాలి. కానీ గిల్ ఆ పని చేయడం లేదు' అని బద్రీనాథ్ విమర్శించాడు.

**గిల్ కాంట్రిబ్యూషన్ సున్నా!**

93.. గత మూడు టెస్టుల్లో కలిపి గిల్ చేసిన పరుగులు. ఇందులో అతడి బెస్ట్ స్కోరు 31. దీన్ని టార్గెట్ చేసుకొనీ బద్రీనాథ్ సీరియస్ అయ్యాడు. నేను నిలబడే పరుగుల వరద పారిస్తాను, నేను ఇలాడే ఆడతానంటూ గొప్పలు చెప్పడం కాదు.. ఏదైనా చేసి చూపించాలన్నాడు. ఫీల్డింగ్‌లోనూ అతడు పొడిచిందేమీ లేదని.. జట్టులో ఉండటం వేస్ట్ అని, అతడి కాంట్రిబ్యూషన్ సున్నా అంటూ ఫైర్ అయ్యాడు బద్రీనాథ్. ప్రాంతీయత, పాపులారిటీ ప్రకారం ఆటగాళ్ల సెలెక్షన్, కంటిన్యూయేషన్ ఉండొద్దని సూచించాడు. టాలెంట్ ఉన్న ప్లేయర్లు అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని.. వాళ్ల ప్రతిభను వ ృథా చేయొద్దని కోరాడు. ఏ ఆటగాడైనా సరిగ్గా ఆడకపోతే తీసేయాలని.. అందరికీ ఒకే న్యాయం ఉండాలని ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేశాడు.

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగోదు.. యువరాజ్ మాస్ వార్నింగ్!




టీమిండియా లెజెండ్ యువరాజ్ సింగ్ తన మనసులో ఏది ఉంటే అదే చెబుతాడు. మనసులో ఒకటి ఉంచుకొని, పైకి మాట్లాడటం అతడికి చేతకాదు. తాను ఏది చెప్పాలని అనుకుంటాడో అది ధైర్యంగా, సూటిగా చెప్పడం అతడి స్టైల్. రిటైర్మెంట్ తర్వాత భారత క్రికెట్‌కు దూరంగా ఉంటున్న ఈ దిగ్గజ ఆల్‌రౌండర్.. శుబ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ లాంటి యంగ్‌స్టర్స్‌కు కోచింగ్ ఇస్తూ మెరికల్లా తీర్చిదిద్దాడు. సందర్భం వచ్చినప్పుడల్లా టీమిండియా గురించి ఇంట్రెస్టింగ్ స్టోరీస్ షేర్ చేసుకునే యువీ.. తాజాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫెయిల్యూర్ మీద స్పందించాడు. వాళ్ల గురించి పలువురు అడ్డగోలుగా మాట్లాడుతున్నారంటూ సీరియస్ అయ్యాడు. యువీ ఇంకా ఏమన్నాడంటే..

**సపోర్ట్ చేయాల్సింది పోయి..**

'టీమిండియా గత 5 ఏళ్లలో ఎన్నో అదుతే విజయాలు సాధించింది. ఆస్ట్రేలియాలో వెంటవెంటనే రెండుసార్లు సిరీస్‌ను సొంతం చేసుకుంది. కంగారూ గడ్డ మీద బ్యాక్ టు బ్యాక్ సిరీస్ నెగ్గిన టీమ్ ఉంటే చూపించండి. ఈ ఘనత సాధించిన మరో జట్టు లేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ జనరేషన్‌లో అత్యుత్తమ ఆటగాళ్లు. కానీ ఇప్పుడు వాళ్ల గురించి చాలా చెడ్డగా మాట్లాడుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదు. భారత జట్టుకు వాళ్లిద్దరూ అందించిన సేవలు, గెలిపించిన ట్రోఫీలు, బాదిన పరుగులను మర్చిపోకూడదు. ఓడినంత మాత్రం ఇలా విమర్శిస్తే ఎలా? మన ఆటగాళ్లంతా నా ఫ్యామిలీ. వాళ్లకు సపోర్ట్ చేస్తూనే ఉంటా' అని యువరాజ్ వ్యాఖ్యానించాడు.

**వాళ్లే డిసైడ్ చేయాలి!**

ఆసీస్ చేతుల్లో భారత్ ఓటమిని అభిమానులు జీరి?ంచుకోలేకపోతున్నారని.. కానీ వాళ్ల కంటే ఎక్కువ బాధ టీమిండియా ప్లేయర్లకు ఉంటుందన్నాడు యువీ. భారత క్రికెట్‌కు ఏది బెస్ట్ అనేది జైషా, బీసీసీఐ పెద్దలు డిసైడ్ చేస్తారన్నాడు. ఫామ్‌లో లేదనే కారణంతో రోహిత్ టీమ్ నుంచి బయటకు రావడం, బెంచ్‌పై కూర్చోవడం మామూలు విషయం కాదన్నాడు. టీ20 వరల్డ్ కప్‌ను దేశానికి అందించిన కెప్టెన్.. టీమ్ కోసం ఈ పని చేయడం గొప్ప విషయమన్నాడు యువరాజ్. బీజీటీ ఓటమి కంటే కూడా న్యూజిలాండ్ చేతుల్లో వైట్‌వాష్ అవడం తీవ్రంగా బాధించిందని పేర్కొన్నాడు. ఆసీస్‌పై గత సిరీస్‌ల్లో గెలిచాం కాబట్టి.. ప్రస్తుత ఓటమిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదన్నాడు.

# ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్.. రోహిత్-కోహ్లీని ఆడిస్తారా.. ఆపేస్తారా..

టీమిండియాకు మూలస్తంభం లాంటి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ తీవ్ర విమర్శలకు గురవుతున్నారు. దశాబ్ద కాలం నుంచి టీమ్ మొత్తం వీళ్ల భుజస్కంధాల మీదే నడుస్తోంది. ఇద్దరూ టన్నుల కొద్దీ పరుగులు బాది ఎన్నో కఠిన మ్యాచుల్లో జట్టును గెలిపించారు. కెప్టెన్స్‌గానూ టీమ్ మీద తమదైన ముద్ర వేశారు. అయితే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్నట్లు.. టాప్ ప్లేయర్లుగా ఉన్న ఈ ఇద్దరూ ఇప్పుడు జట్టులో చోటు కోసం కష్టపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఇద్దరికీ టీమ్‌లో బెర్త్ కష్టంగా మారింది. ఇప్పటికే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతో టెస్టుల్లో వీళ్ల కెరీర్ దాదాపుగా ముగిసిందనే స్పష్టత వచ్చేసింది. త్వరలో జరిగే ఇంగ్లండ్ సిరీస్‌తో వీరి వన్డే క్రికెట్ భవితవ్యం పైనా క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరి.. ఆ సిరీస్‌లో వీళ్లను ఆడిస్తారా? ఆపేస్తారా? అనేది ఇప్పుడు చూద్దాం..

**లీకులు వైరల్!** బీజీటీతో నెల రోజుల పాటు విశ్రాంతి లేని క్రికెట్ ఆడిన భారత ఆటగాళ్లు ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నారు. మరో రెండు వారాల పాటు రెస్ట్‌లో మోడ్‌లో ఉంటారు. ఆ తర్వాత జనవరి 22 నుంచి మొదలయ్యే ఇంగ్లండ్ సిరీస్‌లో పార్టిసిపేట్ చేస్తారు. ముందుగా టీ20 సిరీస్, ఆ తర్వాత ఫిబ్రవరి ఫస్ట్ వీక్ నుంచి వన్డే సిరీస్ స్టార్ట్ కానుంది. అయితే ఈ సిరీస్‌లో




రోహిత్-కోహ్లీ బరిలోకి దిగుతారా? అనేది ఆసక్తికరంగా మారింది. వరుసగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్‌లో జట్టు దారుణ ఓటములతో రోకో జోడీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. బ్యాటింగ్ ఫెయిల్యూర్‌తో వీళ్లను టీమ్‌లో నుంచి తీసేయాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఆల్రెడీ సిడ్నీ టెస్ట్‌లో రోహిత్‌ను ఆడించలేదు. దీంతో వీళ్ల వన్డే కెరీర్ కూడా డేంజర్‌లో పడిందనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. అందుకు తగ్గట్లే వన్డే టీమ్ గురించి బీసీసీఐ కొన్ని లీకులు కూడా వదిలింది.

**ఆడించాల్సిందే!**

చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా ముందుకు నడిపిస్తాడు, ఇంగ్లండ్‌తో సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తాత్కాలిక సారథిగా ఉంటాడంటూ భారత బోర్డు నుంచి కొన్ని లీకులు బయటకు వచ్చాయి. ఇవి నిజమా? కాదా? తెలియదు. కానీ క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఇంగ్లండ్ సిరీస్‌లో రోహిత్-కోహ్లీని ఆడించరట. కానీ ఇందులో నిజం లేదనిపిస్తోంది. ఎందుకంటే ఈ ఇద్దరు స్టార్ల టెస్టు ఫెయిల్యూర్‌కు వన్డేలకు ముడిపెట్టలేం. అందునా వన్డేల్లో వీళ్లిద్దరూ ఎంత తోపు ఆటగాళ్లో అందరికీ తెలుసు. చాంపియన్స్ ట్రోఫీకి ఎక్కువ టైమ్ కూడా లేదు. కాబట్టి ఈ సమయంలో రోహిత్-కోహ్లీని తీసేస్తే బీసీసీఐ మీద, టీమిండియాపై వ్యతిరేకత పెరుగుతుంది. ఇంగ్లండ్ సిరీస్ పెరార్మెన్స్‌ను బట్టి చాంపియన్స్ ట్రోఫీలో రోకో జోడీని టీమ్‌లోకి తీసుకోవాలా? వద్దా? అనే క్లారిటీ వస్తుంది. అందుకే ఈ సిరీస్‌లో వీరిని ఆడిస్తారని అనలిస్టులు అంటున్నారు. ఇంగ్లండ్‌పై ఫెయిలైతే రోహిత్-కోహ్లీకి వేరే ఆప్షన్ ఉండదని.. రిటైర్మెంట్ ప్రకటించక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# గిల్‌కు అంత సీన్ లేదు.. వరల్డ్ కప్ హీరో ఇంట్రెస్టింగ్ కామెంట్స్

రీసెంట్‌గా ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఘోర ఓటమి పాలైంది. ఒకదశలో 1-0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా.. చివరికి వచ్చేసరికి 1-3తో సిరీస్‌ను కోల్పోయింది. ఈ పరిస్థితికి సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా ఫెయిల్యూర్‌తో పాటు యంగ్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్ వైఫల్యం కూడా కారణమనే చెప్పాలి. ఈ మధ్య కాలంలో గిల్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. వరుస వైఫల్యాలతో తీవ్రంగా విమర్శల పాలవుతున్నాడు. అతడికి టీమ్‌లో ఉండే అర్హత లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో యంగ్ క్రికెటర్ ఆటతీరుపై 1983 వన్డే వరల్డ్ కప్ హీరో క ృష?మాచారి శ్రీకాంత్ రియాక్ట్ అయ్యాడు. గిల్‌కు అంత సీన్ లేదని.. అతడు ఓవర్‌రేటెడ్ ప్లేయర్ అని అన్నాడు.

**గిల్ బదులు సూర్య!**

'శుబ్‌మన్ గిల్‌కు అంత సీన్ లేదని నేను మొదట్నుంచి చెబుతూనే ఉన్నా. కానీ ఎవరూ నమ్మలేదు. నా మాటలు పట్టించుకోలేదు. గిల్‌కు ఇన్ని చాన్సులు దొరుకుతున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్ లాంటి ప్లేయర్లకు ఎక్కువ అవకాశాలు ఇవ్వకపోవడం షాకింగ్ అనే చెప్పాలి. సూర్యకు లాంగ్ ఫార్మాట్‌లో సరైన అవకాశాలు లభించలేదు. టెక్నికల్‌గా అతడు బాగా సౌండ్ ప్లేయర్.

కానీ అతడిపై మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచలేదు. వైట్‌బాల్ స్పెషలిస్ట్ అంటూ ముద్ర వేసేశారు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అదుతేంగా రాణిస్తున్న రుతురాజ్ గైక్వాడ్ వంటి వారిని కూడా పట్టించుకోవడం లేదు. ఇండియా ఏ టూర్స్‌లో మెరుపులు మెరిపిస్తున్న సాయి సుదర్శన్ వంటి టాలెంటెడ్ క్రికెటర్స్‌నూ ప్రోత్సహించడం లేదు. వీళ్లకు బదులుగా గిల్‌కు పదే పదే అవకాశాలు ఇస్తున్నారు. ఇది ఏమాత్రం కరెక్ట్ కాదు' అని క ృష?మాచారి శ్రీకాంత్ సీరియస్ అయ్యాడు.




# రోహిత్‌కు అంబానీ వార్నింగ్.. ఓవరాక్షన్ చేస్తే ఊరుకోనంటూ..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అసలే వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్నాడు. బ్యాట్ గర్జించకపోవడం, టీమ్ కూడా ఫెయిల్యూర్స్‌లో నుంచి బయటపడకపోవడంతో ఆస్ట్రేలియాతో ఆఖరి టెస్ట్‌లో బరిలోకి దిగలేదు హిట్‌మ్యాన్. దీంతో అతడి కెరీర్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. తాను ఎక్కడికీ వెళ్లడం లేదని.. ఇప్పట్లో రిటైర్ కాబోనని అతడు క్లారిటీ ఇచ్చినా.. ఆటకు స్వస్తి పలుకుతాడనే అనుమానాలు వస్తున్నాయి. రోహిత్ ఇదే మాదిరిగా ఆడితే చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో బెర్త్, వన్డే కెప్టెన్సీ తీసేసే ప్రమాదం ఉంది. ఈ తరుణంలో హిట్‌మ్యాన్‌కు మరో షాక్. అతడికి వార్నింగ్ ఇచ్చింది ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్. మరి.. రోహిత్ ఏం తప్పు చేశాడని అతడ్ని హెచ్చరించారో ఇప్పుడు చూద్దాం..

**రిపీటైతే వదిలేది లేదు!**

ఐపీఎల్-2025కు ఇంకా సమయం ఉంది. కానీ ఇప్పటినుంచే జట్లు క్రమంగా ప్రిపరేషన్స్ మొదలుపెడుతున్నాయి. యువ ఆటగాళ్లను తీర్చిదిద్దడం, ఇతర సన్నాహాల్లో ఫ్రాంచైజీ యాజమాన్యాలు బిజీగా ఉన్నాయి. ఈ తరుణంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ సహా ముంబై జట్టులోని జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ లాంటి కోర్ ప్లేయర్లకు అంబానీ ఫ్యామిలీ వార్నింగ్ ఇచ్చిందని సమాచారం. ఇప్పటి నుంచే అందరూ కలిసికట్టుగా ఉండాలని..

వచ్చే సీజన్‌లో అందరూ ఐకమత్యంతో ముందుకెళ్లాలని ఆదేశించిందట. ముంబై టీమ్ ప్రతిష్ఠ, క్రేజ్, పాపులారిటీని ద ృష్టిలో పెట్టుకొని అంతా ఒళ్లు దగ్గర పెట్టుకొని ఉండాలని చెప్పిందట

# పేరుకే విలన్



తెరపై విలన్ పాత్రలు పోషించిన వారందరికీ మంచి మనసు ఉంటుందని మరో విలన్ పాత్రదారి నిరూపించాడు. పాతరోజుల్లో ఎస్. వి. రంగారావు, ప్రభాకర్ రెడ్డి వంటివారు, ప్రస్తుతం సోనుసూద్, ప్రకాశ్ రాజ్ వంటి వారు ప్రజలకి ఎలా సేవ చేస్తుంటారో తెలిసిందే. ఇప్పుడీ లిస్ట్ లోకి మరో విలన్ కూడా చేరాడు. అతడే కబీర్ దుహన్ సింగ్. ఇంతకీ కబీర్ దుహన్ సింగ్ ఏం చేశాడంటే.. కబీర్ దుహన్ సింగ్.. కానీ ఆయ న చేసే పని గురించి తెలిస్తే.. ఆయనకి సెల్యూ ట్ కొట్టి ఫ్యానిజం చేస్తారు. ఇంతకీ కబీర్ దుహ న్ సింగ్ ఏం చేశాడని, గొప్పలు చెబుతు న్నారని అనుకుంటున్నారు కదా! ఆ విషయం తెలుసు కునే ముందు.. 2015లో గోపీచంద్ హీరోగా నటించిన 'జిల్' సినిమాతో టాలీవుడ్‌లో విలన్‌గా అరంగేట్రం చేసిన ఈ నటుడు.. ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా చేతినిండా సినిమాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. స్టార్ హీరోల సినిమాలలో సైతం ఆయనకిప్పుడు ఓ పాత్ర రెడీగా ఉంటుంది. అలాంటి నేమ్‌ని కబీర్ సొంతం చేసుకున్నాడు.

'సర్దార్ గబ్బర్ సింగ్, వేదాళం, కిక్ 2' ఇలా ఒకటే మిటి.. ఈ మధ్య కాలంలో వస్తోన్న స్టార్ హీరోల సినిమా లన్నిం టిలో నూ కబీర్ కనిపిస్తూనే ఉన్నారు.రియల్ లైఫ్‌లో మాత్రం ఆయ న నిజంగా హీరోనే అని చెప్పుకోవచ్చు. ఎందు కంటే, ఆయన ప్రతి సినిమాకు పాటించే రూల్.. ఆయ నని రియల్ లైఫ్‌లో హీరోని చేసింది. ఆయన పాటించే రూల్ ఏమిటంటే.. కబీర్ దుహన్ సింగ్ ఏ సినిమాకైనా సైన్ చేసి, మొదటి చెక్ అందగానే మరుసటి రోజు పేదవారందరికీ పిలిచి భోజనం పెడతారట. ఇది ఇప్పటిది కాదు.. దాదా పు ఆయ న ప్రతి సిని మా కు మొదటి చెక్ అందుకున్న ప్రతిసారి, ఇలా పేదలకు మంచి భోజనం పెట్టిస్తూ వస్తున్నా రట. ఈ విషయం తెలిసిన వారంతా.. ఆయనది ఎంత గొప్ప మనసు, ఎంత గొప్ప నిర?యం ంటూ ప్రశంసలు కురిపి స్తున్నారు.

# వరలక్ష్మి శరత్‌కుమార్ భర్త నికోలాయ్ సచ్‌దేవ్ గురించి ఈ విషయాలు తెలుసా?

2024 సంవత్సరం పెళ్లి చేసుకున్న సెలబ్రిటీలలో వరలక్ష్మీ శరత్ కుమార్ ఒకరు. అంతకు ముందు విశాల్‌తో పెళ్లి పీటల వరకు వెళ్లిన వరలక్ష్మీ శరత్ కుమార్ సడెన్‌గా పెళ్లి వద్దనుకుంది. ఆ తర్వాత కొంతకాలం కామ్‌గా ఉన్న ఆమె.. తనకు 14 సంవత్సరాలుగా తెలిసిన నికోలాయ్ సచ్‌దేవ్‌ని వివాహం చేసుకుంది. ఆమె పెళ్లాడిన నికోలాయ్ సచ్‌దేవ్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు..

వరలక్ష్మీ శరత్ కుమార్ అందరికీ పరిచయమే. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీ నటిగా కొనసాగుతున్న వరలక్ష్మీ.. ఇటీవల నికోలాయ్ సచ్‌దేవ్‌ని పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అంతకు ముందు విశాల్‌తో పెళ్లి పీటల వరకు వెళ్లిన వరలక్ష్మీ.. ఆ తర్వాత పెళ్లే చేసుకోనంటూ స్టేట్‌మెంట్స్ ఇచ్చింది. కానీ, తనకు 14 సంవత్సరాలుగా పరిచయం ఉన్న నికోలాయ్ సచ్‌దేవ్‌ని వివాహం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. అసలు అతను ఎవరో కూడా ఎవరికీ తెలియదు. సడెన్‌గా అనౌన్స్ చేసింది. అలా ప్రకటించిన కొన్ని రోజులలోనే నికోలాయ్‌తో పెళ్లి పీటలు ఎక్కేసింది. దీంతో అతడు ఎవరని అంతా ఆమధ్య తెగ సెర్చ్ చేశారు. ఈ సెర్చింగ్ నికోలాయ్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు బయటికి వచ్చాయి. ఆ విషయాల్లోకి వెళితే..

నికోలాయ్ సచ్‌దేవ్ ముంబైకి చెందిన ఆర్ట్ గ్యాలరిస్ట్. అతను ముంబైలో 'గ్యాలరీ 7' అనే ఆర్ట్ గ్యాలరీని నడుపుతుంటారు. ఈ గ్యాలరీని చూసేందుకు తరుచుగా సెలబ్రిటీలు వెళు తుండటంతో.. ముంబైలోనే ప్రసిద్ధి చెందిన గ్యాలరీగా పేరు పొందింది. ప్రముఖ ఆర్ట్ గ్యాలరిస్ట్‌లైన నికోలాయ్ తల్లిదండ్రులు అరుణ్ మరియు చంద్ర ఈ 'గ్యాలరీ 7'ని స్థాపించారు. ఇది కాకుండా.. నికోలాయ్ సచ్‌దేవ్ పవర్‌లిఫ్టర్ మరియు ఫిట్‌నెస్ నిపుణుడిగానూ పేరు పొందారు. అనేక పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఆయన విజేతగా నిలిచారు. అలాగే ఆయన టాటూ ప్రేమికుడు కూడా. ఆ విషయం ఆయనను చూస్తేనే తెలుస్తుంది.

ఇక నికోలాయ్‌కి అంతకు ముందే పెళ్లయింది. వరలక్ష్మీని రెండో వివాహం చేసుకున్నాడు నికోలాయ్. 2006లో మోడల్ మరియు ఫిట్‌నెస్ శిక్షకురాలైన కవితను నికోలాయ్ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు కాషా అనే కుమార్తె కూడా ఉంది. కాషాకు కూడా నికోలాయ్ ఫిట్‌నెస్ ట్రైనర్‌గానూ, పవర్‌లిఫ్టింగ్ శిక్షకుడిగానూ వ్యవహరించారు. ఫలితంగా ఆమె అనేక అవార్డులను సైతం గెలుచుకుంది. అయితే పెళ్లయిన 13 సంవత్సరాల అనంతరం నికోలాయ్, కవిత విడాకులు తీసుకున్నారు. 2019లో వీరి వివాహ బంధం పూర్తిగా ముగిసింది. అయితే అప్పటికే వరలక్ష్మీ, నికోలాయ్‌కి పరిచయం ఉండటంతో, వారి పరిచయం ప్రేమ వరకు వెళ్లి, చివరికి పెద్దలని ఒప్పించి పెళ్లి చేసుకున్నారు



# 'పొలిమేర' పోరి పిచ్చెక్కించేసిందిగా.





కామాక్షి భాస్కర్ల.. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో బాగా వినిపిస్తున్న పేరు. ఒక వైపు హీరోయిన్‌గా నటిస్తూనే మరో వైపు.. తనకు వచ్చిన ఇతర అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకుంటుందీ భామ.ప్రస్తుతం వరుస అవకాశాలతో బిజీబిజీగా ఉన్న కామాక్షి భాస్కర్ల.. ఇటీవల వచ్చిన 'మా ఊరి పోలిమేర 2' సినిమాతో మంచి సక్సెస్ అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఆమె.. మరో వైపు 'రౌడీ బాయ్స్', ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం', 'విరూపాక్ష' వంటి సినిమాలలో చిన్న పాత్రలో కనిపించింది.

సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలోనూ చేస్తూ.. తన నటనా పటిమను చాటుకుంటోంది. ఝాన్సీ, దూత వంటి వెబ్ సిరీస్‌లలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. దీంతో తనకంటూ ఓ గుర్తింపును కామాక్షి భాస్కర్ల సంపాదించుకోగలిగింది.కామాక్షి భాస్కర్లలో ఉన్న మరో విశేషం ఏమిటంటే.. ఏ పాత్రలోనైనా ఒదిగిపోవడం. గ్లామర్‌గానూ నటించగలదు. డీ గ్లామర్‌గానూ రక్తి కట్టించగలదు. అలాంటి నైపుణ్యం కొందరి హీరోయిన్లలో మాత్రమే ఉంటుంది. అది కామాక్షి భాస్కర్లలో కూడా ఉంది.తాజాగా ఆమె ఓ గ్లామర్ ఫోటోషూట్ నిర్వహించింది. ఈ ఫోటోలలో ఆమె మరింత అందంగా కనిపిస్తోంది. ఇంతకు ముందు ఇలా ఆమె కనిపించిందే లేదు. అంతగా గ్లామర్‌తో కట్టిపడేసింది. ఈ న్యాచురల్ అందాన్ని చూసేందుకు కుర్రకారు ఎగబడుతుండటంతో.. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'పొలిమేర 3'తో ఈ భామ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఐశ్వర్య రాజేష్ చాలా టార్చర్ పెట్టింది..



దర్శకుడు అనిల్ రావిపూడి బుధవారం రాత్రి నిజామాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో 'సంక్రాంతికి వస్తునాం' హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే మూవీ గురించి మరెన్నో ఇంట్రెస్టింగ్ ముచ్చట్లు చెప్పారు.

# మళ్లీ రమ్మని ఆఫర్ ఇస్తున్నాడు...



డబ్బుందన్న అహంకారంతో ఎవరినైనా అవమానిస్తారా? దీనికి మన న్యాయవ్యవస్థలో ఆడవారికి ప్రత్యేక రక్షణ కల్పిస్తే బాగుండు అంటోంది మలయాళ బ్యూటీ హనీరోజ్.

డబ్బుందన్న అహంకారంతో ఎవరినైనా అవమానిస్తారా? దీనికి మన న్యాయవ్యవస్థలో ఆడవారికి ప్రత్యేక రక్షణ కల్పిస్తే బాగుండు అంటోంది మలయాళ బ్యూటీ హనీరోజ్ . ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది.“నా పేరు వాడితే చాలు ఫ్రీగా పబ్లిసిటీ వస్తుందనుకుంటున్నాడో వ్యక్తి. ఎక్కడపడితే అక్కడ నన్ను మాటలతో వేధిస్తున్నాడు. రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న నేను ఈ వేధింపుల్ని ఎందుకు సహించాలి? నాతో పాటు చాలా మంది సెలబ్రిటీలు అతడి బిజినెస్‌కు సంబంధించిన ఈవెంట్లకు వెళ్తూ ఉండేవాళ్లం. నన్నే టార్గెట్ చేస్తున్నాడు. కానీ అతడు తన ఇంటర్వ్యూలలో నన్నే టార్గెట్ చేస్తున్నాడు. ప్రతిసారీ నా పేరే వాడుకుంటున్నాడు. ఇలా ఒకరి గురించి ఇష్టారీతిన మాట్లాడమనేది సంస్కారం కాదు. మొదట్లో అతడి మేనేజర్లు కలిసేవారు. తర్వాత ఇతడినీ కలిశాను. అప్పుడు ఎంతో మర్యాదగా నడుచుకున్నారు. కానీ ఓ పబ్లిక్ ఈవెంట్‌లో నన్ను డబుల్ మీనింగ్‌తో పిలిచాడు. అతడి షాప్‌కు వెళ్లినప్పుడు మీడియా ముందు నాపై చులకన వ్యాఖ్యలు చేశాడు. అవి నన్నెంతో అసౌకర్యానికి గురి చేశాయి. అప్పుడు నేను మౌనంగా ఉన్నాను. కానీ ఇంటికి వెళ్లాక ప్రోగ్రామ్ నిర్వాహకులకు కాల్ చేసి నాపై చీప్ కామెంట్లు చేస్తే సహించేది లేదని చెప్పాను.

అప్పటి నుంచి తన ప్రోగ్రామ్స్‌కు వెళ్లడమే మానేశాను. అయితే నేను గెస్ట్‌గా వెళ్లిన కార్యక్రమానికే అతను కూడా వచ్చాడు. ఆ విషయం నాకు తెలీదు. నాతో డైరెక్ట్‌గా మాట్లాడలేదు కానీ అందరిముందు మళ్లీ నాపై చవకబారు వ్యాఖ్యలు చేశాడు. తర్వాత మరోసారి తన బిజినెస్ ప్రమోషన్స్‌లో పాల్గొనమని ఆఫర్ ఇచ్చాడు. నేను కుదరదన్నారు. అతడి మేనేజర్.. ఇంకోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. కానీ నేను వారి ఆఫర్‌ను తిరస్కరించాను. నేను కాకపోతే మరో సెలబ్రిటీని వెతుక్కుంటానన్నాడు.

అలాంటప్పుడు నేను తప్పుకున్నా పెద్ద నష్టం లేదు. హనీతో నువ్వు హెూటల్ లో ఉంటున్నావా? అంటూ కొందరు అతడిని పిచ్చి ప్రశ్నలు వేసినప్పుడు తనిచ్చే జవాబు చిరాగ్గా అనిపిస్తుంది. మౌనంగా ఉంటున్నానంటే అన్నింటికీ తలాడిస్తున్నట్లు కాదు. ఇంకా ఇలాగే వేధిస్తే.. పోలీసులను ఆశ్రయిస్తాను” అని పోస్ట్‌లో పేర్కొన్నారు.

2008లో ఆలయం చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన హనీరోజ్ ఆ తర్వాత ఈ వర్షం సాక్షిగా (2014) చిత్రంలో నటించింది. దాదాపు దశాబ్దకాలం గ్యాప్ తర్వాత వీరసింహారెడ్డి చిత్రంలో నటించింది. ఆ సినిమాతో ఆమె పేరు టాలీవుడ్‌లో మార్మోగిపోయింది.



# ఆస్కార్ బరిలో 'కంగువ'.. ఎందుకంటే

యుద్ధాలు జరుగుతుంటాయి... రక్తం ఏరులై పారుతుంది. శవాలు కుప్పలుగా పేరుకుపోతాయి. కానీ ఏ సన్నివేశం మనసును తాకేలా ఉండదు. ప్రేక్షకుడు పాత్రలో లీనమయ్యే క్యారెక్టర్ ఒకటీ కనిపించదు. ఎప్పటిదో ఫాంటసీ కథకి, వర్తమాన కాలానికి ముడిపెడుతూ తెరకెక్కించారు.

ప్రస్తుతం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోన్న విషయం 2024లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచినా సూర్య కంగువ సినిమా ఆస్కార్స్ బరిలో నిలవడం. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఈ సినిమాని యూనానిమస్ గా రిజెక్ట్ చేశారు. అయినా భారత్ నుండి %ాంఘ్మితీం% 2024 బరిలో నిలిచి షార్ట్ లిస్ట్ అయ్యింది. మరోవైపు థియేటర్, ఓటీటీలలో ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన కిరణ్ రావు 'లాపతా లేడీస్' రిజెక్ట్ అయినా విషయం తెలిసిందే. కాగా, కంగువ షార్ట్ లిస్ట్ కావడానికి ప్రధాన కారణాలు ఏంటంటే..

2024 బెస్ట్ పిక్చర్ కోసం మొత్తం 323 సినిమాలు పోటీపడగా ఎలిజిబుల్ లిస్ట్ లో 'కంగువ' చోటు దక్కించుకుంది. ఇక ఈ సినిమా కథనం స్లో గా ఉన్నా.. సినిమాలోని అటవీ ప్రపంచం, అందులో నివసించే తెగ నేపథ్యం, విజువల్ ఎఫెక్ట్స్ ని పరిశీలించి షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది



Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959